*Issued on 6-1-61*

Volume. IV

No. 5

11th March, 1960
(Friday)
21st Phalguna 1881 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Papers laid on the Table of the House | |
| Rules made under the Andhra Irrigation (Levy of Betterment Contribution) Act, 1955 . | 380 |
| Motions for the extension of time for the presentation of the Reports of Joint Select Committees | |
| re: The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958 ... | 380-381 |
| re: The Hyderabad Prevention of Fragmentation and Consolidation of Holdings (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 ... | 382 |
| Budget for the year 1960-61—Voting of Demands for Grants | |
| Demand No. XXIII — Co-operation —Rs. 1,95,08,700 — Passed .. | 383-422 |
| Demand No. XVIII — Medical —Rs. 4,38,01,900 | |
| Demand No. XIX — Public Health—Rs. 3,06,94,500 —Discussion not concluded ... | 422-434 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

---

*Fifty-second day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 11th March, 1960*

The House met at Half Past Eight of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

*Rules Made under the Andhra Irrigation (Levy of Betterment Contribution) Act, 1955*

**The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy)*: Sir, I beg to lay on the Table under sub-section (2) of section 18 of the Andhra Irrigation (Levy of Betterment Contribution) Act, 1955 copies of the Rules and Amendments to the original Rules made under the said Act, published at pages 1–3 of an extra-ordinary issue of the Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 11th January, 1960.

*Mr. Speaker*: Papers laid on the Table.

### MOTIONS FOR THE EXTENSION OF TIME FOR THE PRESENTATION OF THE REPORTS OF JOINT SELECT COMMITTEES

*re: The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958*

**Sri K. V. Ranga Reddy*: I beg to move:

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh

Ceiling on Agricultural Holdings Bill, 1958 be further extended upto 31st July, 1960."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : దీనిని నేను oppose చేస్తున్నాను. ఇదివరకు ఒకసారి extension అడిగారు. ఇచ్చారు. ఇప్పుడు మళ్ళీ extension కు కోరుతున్నారు. ఇది న్యాయంకాదు. Extension కు అడగకుండా వెంటనే report ఇవ్వమని కోరుతున్నాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. Time extension 11-1-60 వరకు ఇవ్వబడింది, ఆ తేదీ దాటి పోయింది. ఈరోజువరకైనా ప్రభుత్వం extension తీసుకోవలసి ఉంది. ఇపుడు జూలై నెల end వరకు, extension అడుగుతున్నారు. ఏప్రెలు end వరకు అని నేను సవరణ ప్రపోజ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్. Oppose చేస్తే చేయవలసిందే తప్ప amendment ఇవ్వడానికి too late.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : నోటీసు మా ముందుకు ఇపుడే వచ్చింది. అమెండుమెంటు too late అంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : ముందు oppose చేస్తున్నామని చెప్పిన తరువాత బెల్లుకొట్టిన తరువాత అమెండుమెంటు అంటే ఎట్లా ? అంతకుముందే చెబితే నాకు అభ్యంతరం లేదు.

The question is :

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958 be further extended upto 31st July, 1960."

The motion was adopted.

*Sri K. L. Narasimha Rao :* I demand a division, Sir.

The House divided :

Ayes : 89 - Noes : 19 - Neutrals : 6

The motion was adopted.

*re : The Hyderabad Prevention of Fragmentation and Consolidation of Holdings (Andhra Pradesh Extension and Amendment) Bill 1958*

**Sri K. V. Ranga Reddy :* I beg to move:

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Hyderabad Preventation of Fragmentation and Consolidation of Holdings (Andhra Pradesh Exension and Amendment) Bill, 1958 be further extended upto 31st July, 1960."

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, నాకు ఒక అమెండు మెంటు ఉంది. ఫలానా తేదీవరకు extension అని తీసివేసి sine die అని పెడితే ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటుంది. ఆ రకంగా పెట్టాలని నా సవరణ.

I beg to move :

"That in the last line of the motion for the words and figures 'upto 31st July 1960', 'substitute the following : '*sine die*'."

*Mr. Speaker*: Amendment moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

"That in the last line of the motion for the words and figures 'upto 31st July, 1960,' 'substitute the following : '*sine die*'."

The amendment was negatived.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, ఏప్రెలు నెలవరకు పొడిగించాలని నా సవరణ.

మిస్టర్ స్పీకర్ : Too late కాబట్టి ఒప్పుకోవడానికి లేదు.

The question is :

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Hyderabad Prevention of Fragmentation and Consolidation of Holdings (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be further extended upto 31st July, 1960."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ : రిపోర్టును సర్క్యులేటు చేయడానికి వీలుగా formalగా మెడికల్ డిమాండును move చేస్తారు.

## BUDGET FOR 1960-61—VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. XXIII—Co-operation - Rs. 1,95,08,700*

*శ్రీ మురళీధరరెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, హైదరాబాదురాష్ట్రంలో కో-ఆపరేటివ్ ఉద్యమం ప్రజల ఉద్యమంగా కాకుండా ప్రభుత్వం వైపునుంచి ప్రారంభించబడింది. తెలంగాణా ప్రాంతంకూడా హైదరాబాదురాష్ట్రంలో ఒక భాగమేకాబట్టి ఇక్కడకూడా అదే పద్ధతి అవలంబించబడింది. ప్రజలు ఇప్పు డిప్పుడే దీనిని తమ ఉద్యమంగా గ్రహిస్తున్నారు. అయినను ప్రజలలో చాలా మంది స్వార్థపరత్వంతో ముందుకువచ్చి, వృత్తులులేని వారికి ఎన్ని రకాల కోరికలున్నా, వారు ఈ ఉద్యమంలో పాల్గొని చాలావరకు సంఘాలను తమ స్వాధీనం చేసుకుని వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఎక్కడాకూడా అట్లా దుర్వినియోగంచేసిన వారిని శిక్షించిన 'సామెత' ఒకటికూడా లేదు. మా మహ బూబ్‌నగర్ జిల్లాలో ప్రతితాలూకాలోను రెండు మూడు సొసైటీలు, టాకాలు, **multi-purpose societies** వున్నవి. కొందరు ముఖ్యమైన సభ్యులు వాటిలో కొన్ని వేల రూపాయలు గల్లంతుచేశారు. ఆడబ్బు ఏమైనదనే విషయం కూడా ఇంతవరకు తెలియదు, ప్రభుత్వంతట్టునుంచి తగినచర్య గైకొనబడలేదు. ఏదో విచారణ చేస్తున్నామంటారు. ఏండ్లతరబడి విచారణ జరుగుతూనే ఉంది. దాని **result** బైటకురావడం లేదు. కొన్ని సొసైటీల విషయంలోనైనా తగిన విధంగా చర్య తీసుకుని అక్కడ వారిపై సరియైన విచారణ జరిపించి నేరస్థు లకు శిక్ష వేస్తేనే తప్ప ఈ ఉద్యమం సరియైన పద్ధతిలో నడపడానికి అవకాశం ఉండదు. ఇప్పుడే ఈ కో-ఆపరేటివ్ ఉద్యమంలో **interest** తీసుకునేవారు చాలావరకు స్వార్థంతో తమయొక్క కాంక్షలను పూర్తిచేసుకోడానికి పదిమందిని కూడగట్టుకుని వచ్చి ఇందులో చేరుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో **Public Societies Act** క్రింద **trusts** అని చెప్పి ఏర్పాటు చేస్తు న్నారు. వాటి క్రింద వేలకు వేల రూపాయలు, కొన్ని ప్రాంతాలలో లక్షలకు లక్షలుకూడా, ఇవ్వబడినట్లు వింటున్నాము. వాటిపై ప్రభుత్వానికి గాని కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకుకాని **check** ఏమీలేదు. వాటిపై ఖాదీబోర్డు వారికే **check** ఉంది. ఖాదీబోర్డులో పనిచేసే కొందరు ఉద్యోగులకు ఈ ట్రస్టులలో కొంతభాగం వున్నట్లు వినికిడి. ఎన్నివేలు, లక్షలు నష్టం వచ్చినా ఎలాంటి విచారణ ఉండదు. కొన్ని సందర్భాలలో ప్రత్యేకంగా పోయి రిప్రజెంటుచేసి నప్పటికి వారు పెడచెవిని పెడుతున్నారు. ఉదాహరణకు - దేవరకదరలో రెండుమూడు సంవత్సరాల క్రితం ఒక ట్రస్టు ఏర్పడింది. దానిని గురించి నేను స్వయంగా పోయి చెప్పాను. 16 వేల రూపాయలు మంజూరు అయినవి. అధ్యక్షుడుగా వున్నవాడు 16 వేలనుండి రెండు, మూడువేల రూపాయలు

మాత్రమే తెచ్చి భవననిర్మాణం, గానుగలు మొదలయిన ఖాతాక్రింద చూపి మిగతా డబ్బును ఉపయోగించి వ్యాపారం చేయడం ప్రారంభించాడు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికిని, ఖాదీబోర్డు దృష్టికి తెచ్చినప్పటికి ఎట్టి చర్య గైకొనబడలేదు. నారాయణపేటలో కంబళ్ళ సొసైటీ ఒకటి ఉంది. అక్కడ చాలా అక్రమాలు జరుగుతున్నాయని, అక్కడ actual గా కంబళ్ళు కొనడం, అమ్మడం జరగడము లేదని, కొంత సరుకును ఒక పర్యాయం కొని, దానినే పదేపదే అమ్మినట్లు, కొన్నట్లు చూపి రిబేటుమాత్రం తీసుకొని కొందరు ముఖ్యమైనవారు కొట్టును కాపాడుతున్నారని అధ్యక్షులు, కార్యదర్శులు అయినవారు డబ్బును అపహరిస్తున్నారని ఎన్నో రకాల అప్లికేషన్లు వచ్చినా, ఖాదీబోర్డుకు రిప్రజెంటు చేయబడి బోర్డువారుకూడా డబ్బు దుర్వినియోగం కాబడిందని అక్కడ కార్యదర్శి మిగతావారినుండి రాబట్టవలెనని దానిని రద్దుచేయాలని ప్రభుత్వానికి తెలిపినా ఇంతవరకు ఎట్టి చర్య గైకొనబడలేదు.

ధన్వాడలో కూడ ఒక కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. ఒక Hand-pounding Society ఉన్నది. Trust ఉన్నది. Trust లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. Trust కు ఉన్నటువంటి Share Capital కు 10 రెట్లు ఇస్తున్నారు. Co-operative Societies కు మాత్రం 8 రెట్లే ఇస్తున్నారు. Co-operative Societies పైన అన్ని రకాల check ఉంటుంది. ప్రభుత్వం ఇష్టంవచ్చినప్పుడు వెళ్ళిచూడవచ్చు. డబ్బు లోటు వస్తే ఎవరిమీదనైనా బాధ్యతమోపి, డబ్బు తిరిగి రాబట్టుకోడానికి అవకాశం ఉన్నది. అటువంటివాటికి తక్కువ డబ్బు ఇవ్వడం, Trust కు ఎక్కువ డబ్బు ఇవ్వడం జరుగుతోంది. దీనిని సరిదిద్దాలని కోరుతున్నాను.

*శ్రీమతి వై. శీతాకుమారి (బాన్‌స్వాడ): అధ్యక్షా, సహకారశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. ప్రస్తుతం ఈ శాఖకు మంత్రిగా వున్నవారు యీ సబ్జక్టులో చాల అనుభవంగలవారు. వారు మదరాసులో కూడ ఇదే శాఖను నిర్వహించారు. ఈ విషయంలో ఉత్సాహం గలవారు మనకు మంత్రిగా రావడం ఆంధ్రదేశంయొక్క అదృష్టమని నేనను కొంటున్నాను. సహకారోద్యమం ఆంధ్రదేశంలో ప్రారంభించబడి అర్ధశతాబ్దానికి పైగా అయినది. ఎందరో మహనీయులు శ్రీ చెఱకువాడ నర్సింహం పంతులుగారు, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు యీ ఉద్యమం కోసం తమ శక్తి నెక్కువగ ధారపోసినారు. ప్రస్తుతం ప్రభుత్వమే యీ ఉద్యమాన్ని ప్రోత్సహించుతున్నందుకు సంతోషించవలసి ఉంటుంది. ఆంధ్రదేశంలో సహకార సంఘాల ద్వారా అనేక పనులు జరుగుతున్నాయి. అనేక వృత్తుల

వారు వీటిలో చేరుతున్నారు. చేనేత పనివారు, బెస్తవారు సహకార సంఘాలు స్థాపించుకొంటున్నారు. అనేకమంది సోదర సభ్యులు చెప్పినట్లుగా rebate ఇవ్వడంలో కొంత అన్యాయాలు జరుగుతున్నట్లు అనిపిస్తున్నది. సహకార సంఘాలలోని వృత్తులు చాల మంచివి. చేనేత వృత్తి భారతదేశమంతటిలోనూ పేరుగాంచింది. Rebate పద్ధతి మార్చి ఇంకొక విధంగా ప్రోత్సహిస్తే బాగుం టుందేమో ఆలోచించమని కోరుతున్నాను. బెస్త పనివారికి, కమ్మరులకు, చర్మకారవృత్తి చేసేవారికి ప్రభుత్వం సహకారం ఇస్తోంది. ఇటువంటి పరిశ్రమ లన్నిటినీ కూడ ప్రభుత్వం అభివృద్ధిచేయాలి. సహకార సంఘాలుగా ఏర్పడని కమ్మరులు, శిల్పులు మున్నగువారు సహకార సంఘాలు పెట్టుకొంటా మంటున్నారు. వారిని ఎంతవరకు ప్రోత్సహించడానికి వీలుంటుందో ప్రభుత్వం ఆలోచించి సహకరించవలసి వుంటుంది. ఈ నగరంలో సహకార ముద్రణాల యాలు, maternity homes పెట్టుకొంటున్నారు. వాటిని ప్రభుత్వం ప్రోత్స హించవలసి ఉంటుంది స్త్రీలు "Women Co-operative Industries పెట్టుకొని చిన్నచిన్న గృహ పరిశ్రమలను అభివృద్ధిచేసుకుంటాము" అంటు న్నారు. కాని ఇందులో ఒక చిక్కు ఉన్నది. స్త్రీలు ఆఫీసులచుట్టు ఎక్కువగ తిరుగలేరు. తగు కాగితాలు సంపాదించుకోడంలో వారికి కష్టం ఉన్నది. ఉద్యోగాలలో కొద్దిమంది స్త్రీలే ఉన్నారు, కాబట్టి ఎక్కువ మంది స్త్రీలను ఉద్యోగాలలోనికి తీసుకొని, ఇట్లాంటి సహకార సంఘాలు స్థాపించుకోడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుంది. ఈ సహకార సంఘాలు రైతులకు కామధేనువు వంటివి. గ్రామాలలో భూమి తనఖా బ్యాంకులు, Credit Societies ఉండడంవల్ల రైతులు చాల అభివృద్ధిచెందుతున్నారు. ఇవి చక్కగా చురుకుగా పనిచేయుటకు ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకోవలసి ఉంటుంది.

తెలంగాణాలో సహకార ఉద్యమం వ్యాప్తిలో లేనందువల్ల రైతులు ఋణాలతో బాధ పడుతున్నారు. 20వ శతాబ్దంలోకూడ నూటికి 25 రూపా యల వడ్డీతీసుకొనే పెట్టుబడిదారులున్నారు. తరతరాలుగా రైతులు చాల బాధ పడుతున్నారు. అందువల్ల Credit Societies ఎక్కువగా స్థాపించి ఎక్కువగ ఋణాలిచ్చేటట్లు చేయవలసి వుంటుంది.

ఈనాడు భారీ పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. నిజామాబాద్ లో పంచదార ఫ్యాక్టరీ స్థాపించబోతున్నారు. ప్రజల సహకారంతోను, ప్రజల వాటాలతోను దానిని స్థాపించబోతున్నారు. ఇంకా కొంచెం త్వరగా వచ్చే టట్లు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించవలసి వుంటుంది. నిజామాబాద్ జిల్లాలో చెరుకు ఉత్పత్తి ఎక్కువగా ఉన్నది. కాబట్టి ఇతర చిన్నచిన్న ఫ్యాక్టరీ లను కూడ అక్కడ స్థాపించడానికి వీలుంటుందేమో ప్రభుత్వం ఆలోచించాలి.

సహకార క్షేత్రాలను ఎక్కువ చేస్తామని 3 సంవత్సరాల క్రిందట నాగపూర్‌లో తీర్మానం చేశాము. దీనిమీద అనేకమైన తర్జనభర్జనలు జరుగుతున్నాయి మంచిదని కొందరు, కాదని కొందరు అంటున్నారు. ఇది ఉపన్యాసాలలోను, వ్రాతల రూపంలోను ఉన్నదేకాని ఆచరణలో లేదు. అందువల్ల సత్వరంగా అభివృద్ధి చెందడంలేదు. ఇందుకు నేను ఒక సూచన ఇస్తున్నాను. సహకారశాఖ మంత్రిగారు, ఇతర మంత్రులు కలిసి కూర్చుని బాగుగా ఆలోచించి ఏక వర్ష ప్రణాళిక వేసుకొని ఏయే భూములలో ఏయే పద్ధతులలో సహకార సంఘాలు పెడితే బాగుంటుందో నిర్ణయించుకొని ఆ విధంగా చేస్తే బాగుంటుంది. సహకార సంఘాలు విరివిగా స్థాపిస్తే వీటివల్ల వచ్చే లాభనష్టాలు ప్రజలకు తెలుస్తాయి. దీనివల్ల మనం ముందుకు పోవడానికి వీలుంటుందని నేననుకొంటున్నాను.

గృహనిర్మాణముల సందర్భంలోకూడ సహకార సంఘాలవల్ల ఉపయోగం జరుగుతున్నది. జంటనగరాలలో యీ పద్ధతిన ఎన్నో ఇండ్లు నిర్మాణమవుతున్నాయి. గ్రామాలలోకూడ ప్రచారంచేసి యీ సంఘాలను స్థాపించితే బాగుంటుంది. రైతులకు ఇళ్ళ సౌకర్యాలు కలుగుతాయి. మద్రాసులో బెస్త పనివారికి సహకార పద్ధతిలో ఇండ్లు నిర్మిస్తున్నారు ఈ విషయం తెలిసి, నాకు ఆనందం కలిగింది. చేనేత వృత్తివారు, గీత పారిశ్రామికులు, చిన్నచిన్న రైతులు సరైన ఇళ్లు కట్టుకోలేక బాధలు పడుతున్నారు. ప్రభుత్వం వారికి వేలాది రూపాయలివ్వనక్కరలేదు. వందలలో ఇస్తేచాలు. దీనితో వారు చిన్నచిన్న ఇళ్లు కట్టుకో గలుగుతారు. ప్రధాన వృత్తుల వారికోసం సహకార గృహనిర్మాణ పథకం ప్రారంభించుటకు ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను సహకారశాఖ మంత్రిగారినభినందిస్తూ, మీకు వందనాలనర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, మంత్రిగారు కొన్ని వివరాలిచ్చారు. అందుకు సంతోషం చూపవలసియున్నది. రాజకీయ వాతావరణంవల్ల కొంతపని చెడిపోతున్నదనే భావం ఉన్నది. క్రిందటిసడవ **Estimates Committee** కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు గురించి సమగ్రంగా విచారణచేసింది. అందులోని ఒక ముఖ్యమైనవిషయం చెబుతాను. 1,12,00,000 రూపాయల ఆదాయం కలిగినట్టిది, ఇప్పుడు 18.00.000 రూపాయల **balance** ఉన్నటువంటిది **Co-operative Agricultural Marketing Development Fund** ఉన్నది. దాంట్లో 15,000 రూపాయలు **staff** కోసం తప్ప ఇక వేరే ఖర్చుపెట్టి చేస్తున్నపని ఏమీలేదు. ప్రభుత్వం ఆ సొమ్మును

general fund లో కలపడమో, Co-operative business కు కలపడమో చేయాలి. ఆ staff ను ఇంకొక శాఖకు కలుపుతారని ఆశిస్తున్నాను.

Co-operative administration లో ఒక ఆశ్చర్యకరమైన పథకం ఉన్నది. Co-operative department లో I. A. S. వారిని వేయడము, ఆ మరునాడు non-technical department లోకి పంపించడం జరుగుతోంది. కొత్తగా recruit అయిన I. A. S. లని కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకు తేవడం జరుగుతోంది. ఈ రెండు పరస్పర విరుద్ధంగా ఎందుకు జరుగుతున్నాయో నాకు తెలియడంలేదు. శ్రీ నెహ్రూగారు Technical departments లో administrative people ఉండకుండా వుండడం మంచిదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించాలి. ఈ డిపార్టుమెంటులో "ఖర్చు చాల పెరిగింది, చాల అభివృద్ధి కనిపిస్తోంది" అని మంత్రిగారు మొదటిలోనే చెప్పారు. డిపార్టుమెంటులో staff పెరిగినప్పుడు work కూడా పెరుగుతుంది. కాని ఖర్చు పెరిగినంతగా work లో progress పెరగడం లేదని చెప్పవలసి వుంటుంది. Proportionate progress లేదు. ఈనాడు 60,000 రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, మొత్తం works కు 1,20,00,000 ఖర్చు ఉన్నప్పటికీ staff పెరిగి ఖర్చు కనబడుతోంది కాని development లో మాత్రం progress లేదు.

Estimates Committee report ఉన్నది. 90 వేల రూపాయలు ఖర్చుచేయమని ఇస్తే ఇంకా మిగిలి ఉన్నది. అటువంటిది lapse కాకుండా చేయడానికి మంత్రిగారు ప్రయత్నించాలని కోరుతున్నాను.

నిజలింగప్ప కమిటి రిపోర్టు ఇచ్చినది. మనదేశంలో Co-operative farming అని చెప్పగానే కొందరికి అతి బెదురుపుట్టుకు వచ్చింది. ఎర్రగుడ్డ చూపితే ఆబోతుకు బెదురువస్తుంది. కాని Co-operative farming అంటే ఎందువల్ల వీరికి యీ బెదురు వచ్చిందో నాకు అర్థంకావడంలేదు. నిజలింగప్ప కమిటీ ఉన్న అన్నిసమస్యలను తీవ్రంగా, ఓపికతో ఆలోచించింది. ఏవిధంగా ఆలోచించినా సహకారజీవితంకంటె మరొక ఉత్తమమైన జీవితంలేదని నేనను కొంటున్నాను. ఇందులో నాకు దృఢవిశ్వాసం ఉన్నది. నేను రాజకీయ జీవితం సహకార జీవితంతోనే ప్రారంభించాను. 1920 లో ఖద్దరు సహకార సొసైటీ ప్రారంభించాము. నా రాజకీయజీవితం దానితోనే ప్రారంభించాను. సహకారజీవనమే నిజమైన జీవనమని నా ఉద్దేశ్యం. నిజలింగప్పకమిటీ రిపోర్టులో అఖరున చెప్పినది చదివి వినిపిస్తాను.

"The experience so far gained leads us to believe that local talent and leadership are available and can

be utilised for co-operative farming and other constructive nation-building purposes. The real difficulty is not with regard to the availability of talent, but lack of adequate opportunities and recognition for work. This has created frustration among some willing workers. The enthusiasm and energy of others have been wasted on purposes which are unproductive and generate tension. Unsuccessful societies offer experience which can be avoided in others. Successful ones confirm our belief that co-operative farming is good for small and medium cultivators and can be a success. What is needed is sustained and continuous effort on the part of the people and the Government."

కో-ఆపరేటివ్ ఫార్మింగ్ అనేటప్పటికి చైనాలో వచ్చిన కో-ఆపరేటివ్ ఫార్మింగునే ఇక్కడ తీసుకు వస్తారేమో అని మొట్టమొదల ఖంగారు వచ్చింది. చైనాలో పది సంవత్సరాల అభివృద్ధినిగురించి వారు ఇచ్చిన రిపోర్టులో ఒక భాగం చదువుతాను.

"The movement of socialist transformation of agriculture also went through the transitional forms of mutual-aid teams containing rudiments of socialism and of semi-socialist elementary agricultural producers' co-operatives characterised by pooling of land as shares, unified management and proportionate distribution of income according to work done and the amount of land"

అనేది ఖచ్చితంగా చెప్పారు నాకు అనుమానం ఏమిటంటే - ఇంత గాబరా పడడానికి కారణం సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు అని అనుకుంటాను. అంతకుముందు ఎవ్వరూ ఊహించలేదు. నాగపూరు కాంగ్రెసులో తీర్మానం వచ్చినపుడు

"The Sub-Committee was therefore of the view that the surpluses derived on application of such ceilings should be formed on a co-operative basis." అని అన్నారు.

ఇపుడు వచ్చిన ప్రమాదం ఏమిటంటే - formed on co-operative basis కాదు. దాని వెనుక ఒక pre-condition ఉంది.

"...view that the surplus derived on application of such ceilings should be formed on a co-operative basis."

అందువల్ల సెకండు పార్టు దెబ్బ కొట్టడంకోసం ప్రస్తుతం ఫస్టు పార్టు అమలులోనికి రాకుండా పోతుందని ఆశ. సేవింగును వ్యతిరేకించడానికి,

భూస్వాములంతా తమకున్న భూమిని రక్షించుకోడానికి, first line of defence క్రింద ఏమీ తెలియని జనానికి ఈ scare పుట్టించారు. ఆ కమిటీ రిపోర్టులో క్లియర్ గా చెప్పారు.

'For this purpose, the State Government should forthwith introduce the necessary legislation and simultaneously prapare themselves on the one side for creating the necessary administrative machinery for applying ceilings and on the other for setting up a co-operative organisation. The Sub-Committee considers that with a view to removing all uncertainty in this field and in the minds of the tiller, the whole business of taking over the surpluses on the application of ceiling and distributing the surplus land so acquired should be completed within a period of three years.'

అందువల్ల మూడు సంవత్సరముల లోగా సమగ్రంగా ఆలోచించి భూసంస్కరణలను అమలుపరచి మిగిలిన పొలాన్ని కో-ఆపరేటివ్ ఫార్మింగ్ క్రింద పెట్టాలని అన్నారు. నిజంగా మన ప్రభుత్వం ఒక చిన్న పొరపాటు చేసినదని నా నమ్మకం. నిజలింగప్ప కమిటీకి ఆంధ్రదేశంలో ఉన్న కో-ఆపరేటివ్ ఫార్మింగ్ గురించి రిపోర్టు సమగ్రంగా ఇవ్వలేదు. రెండు సొసైటీలే ఆంధ్ర దేశానికి సంబంధించి ఇచ్చారు. మొదట Tenants Co-operative Societies వచ్చాయి. వాటికి ఈ రోజున బ్యాంకులు డబ్బు ఇవ్వడంలేదు కొద్దిగా వెనుకటి చరిత్రకు వెళ్ళాలి. మొదటి రోజులలో క్రిస్టియన్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు మద్రాసులో వుండేది. ఆ సొసైటీలకు ఇచ్చేవారు. ఆ బ్యాంకును కమ్యూనల్ సొసైటీ అక్కరలేదని రద్దుచేసిన తరువాత, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు డబ్బు ఇవ్వడం మామూలు లేదని కనుక డబ్బు ఇవ్వము అని చెప్పారు. అందువల్ల అమలుజరుపలేము ప్రభుత్వంకూడా ఒక చిన్నపొరపాటు—కాదు, పెద్దపొరపాటే చేసినది. తనుదగ్గర ఉన్నదని చెప్పిన 40 లక్షల ఎకరాల భూమిని—తైలాంగంవద్ద కాకుండా ప్రభుత్వం చేతులలో ఉన్న భూమిని—కో-ఆపరేటివ్ ఫార్మింగ్ పద్ధతులలో సక్రమంగా నడిపి ఉన్నట్లయితే పెద్ద నాయకులు బీదప్రజలలోనికి వెళ్ళి కలుగజేస్తున్న scare, గాభరా మాత్రం అమలుజరిగేది కాదు. ప్రభుత్వ పొలాన్ని ఇవ్వకుండా, రివెన్యూ ఉద్యోగుల చేతులలో రోజురోజూ బాధలుపడుతున్న ప్రజలు ప్రభుత్వం పొలం విషయంలోనే కో-ఆపరేటివ్ ఫార్మింగును అమలుజరుపలేదు. ఇక వారు అమలుజరుపబోయే కో-ఆపరేటివ్ ఫార్మింగు ఎంత అధ్వాన్నంగా ఉంటుందో అనే భయం వచ్చింది. అందువల్ల ఇది మనకు ఛాలెంజ్ అని చెబుతున్నాను. కో-ఆపరేటివ్ ఫార్మింగును vested interests oppose చేయాలని చూస్తున్నారు. దానికి జవాబు చెప్ప

డానికి ప్రజా ఉద్యమాన్ని కావలసినంతగా కేంద్రీకరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నా మనవి ఏమిటంటే ఇప్పుడున్న మెషినరీ దీనికి పనికిరాదు. ఇప్పుడున్న అధికారులంతా rule ridden, audit ridden, property ridden. ఈ మూడు లేకపోతే వారికేమీ అక్కరలేదు. అధికారులలో మార్పు రాలేదు. అయితే క్రొత్తగా వచ్చిన యువకులు కొందరున్నారు. వారు చాలా చైతన్యముతో, మనం ఏదో కో-ఆపరేటివ్ ఉద్యమాన్ని తీసుకున్నాము, దానిని మనం అమలుజరుపకపోతే ఎట్లా అని పనిచేస్తున్నారు వారికి 'హెచ్చరిక' ఇవ్వాలి; ఉత్సాహం ఇవ్వాలి; ముందుకు తీసుకుపోవాలి. మంత్రిగారు రెండు శాఖలకు, దేవాదాయాలకు కో-ఆపరేషన్‌కు సంబంధించినవారు కనుక నేను మనవిచేసేది ఏమిటంటే—ఇపుడు వేలంపాటలు వేస్తుండే విధానం కాకుండా, సీలింగు వచ్చేలోగా, కో-ఆపరేటివ్ ఫార్మింగు అమలుజరిపి వ్యక్తుల పేరిట మాత్రం ఇస్తూ ఉండేది. ప్రభుత్వం సహాయం తప్పకుండా ఇవ్వాలి. ధనవంతుల పేరుతో ఉన్నదానిని చిన్నవారికి ఇచ్చి, పెద్దవారు interested people ప్రోగై వారు తీసుకొని చిన్నవారిని వెళ్ళగొడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయతలో వున్నాం. దానిని వ్యతిరేకించి మెషినరీ పనిచేయడానికి కో-ఆపరేటివ్ ఫార్మింగును వ్యతిరేకించేవారికి ప్రాక్టికలుగా అమలుజరిపి, చూపి ఛాలెంజికి జవాబు చెప్పడానికి మా అండదండ లుంటాయని మనవిచేస్తున్నాను.

*శ్రీ టి. పాపారావు (నగరికటకం): అధ్యక్షా, ఈనాడు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదా లర్పిస్తూ, నాకు ఇచ్చిన ఆరు నిముషాలకు తోడుగా మరొక నాలుగు నిముషాలు ఇప్పించాలని కోరుతున్నాను. కో-ఆపరేటివ్ ఉద్యమం చాలా ముఖ్యమైనది, ప్రాముఖ్యతలోనికి వస్తున్నదనే విషయం మన కందరకు తెలుసు అయితే కో-ఆపరేటివ్ కామన్వెల్తు అని రాజ్యాంగ విధానంలో వ్రాసుకుని, కో-ఆపరేటివ్ వ్యవసాయానికి ఫారములు పెడుతున్న ఈ రోజులలో 1932 నాటి చట్టాన్ని పట్టుకుని దానితో కాలక్షేపం చేయడం చాలా హాస్యాస్పదం. దానివల్ల కో-ఆపరేటివ్స్‌లో ఒక నియంతృత్వ విధానం అవలంబించడం జరుగుతున్నది. అక్కడ ఎవరైతే అధికారంలో ఉంటారో వారు అభివృద్ధి నిరోధకంగా క్రొత్తవారిని రానివ్వకపోవడం, వారికి అనుకూలంగా ఉన్న individuals shares నే కలెక్టు చేయడం, ఏ సొసైటీలు తమకు అనుకూలంగా ఉన్నాయో, ఏ సొసైటీలు ప్రతికూలంగా ఉన్నాయో చూడడం—ఈ రకంగా కో-ఆపరేటివ్ రంగం రాజకీయాలకు అతీతమైనప్పటికి రాజకీయాలను, గ్రూపులును, పార్టీలను అందులో చొప్పించడంవల్ల spirit of Co-operation కే, అసలు విధానాన్నే కలుషితం చేస్తున్నారని వేరే చెప్పనక్కరలేదు. ఒక ఉదాహరణ ఇస్తున్నాను. శ్రీకాకుళంజిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు

విషయం చూడండి. అది నేటికి నాలుగైదు సంవత్సరాలనుంచి సూపర్ సెషన్‌లో ఉన్నది. లేటు పిల్లి అప్పలనాయుడుగారు చనిపోయిన తరువాత బ్యాంకులో ఎక్కువమంది డైరక్టర్లు support చేసినప్పటికి కూడా ముగ్గురు డైరక్టర్లతో individual shares ను కలెక్టు చేయడం, దానిపై పిటిషన్లు ఫిర్యాదులు ఇప్పటి రిజిష్ట్రారుకు, జాయింటు రిజిస్ట్రారుకు వెళ్ళడం; ఈ అనుభవం వచ్చినపుడు ముగ్గురు డైరక్టర్లు defunct అయిపోయారని చెప్పిన తరువాత కూడా షేర్లను allow చేయడంజరిగాయి. సూపర్‌సెషన్ పీరియడు ఇంకా నెలా పదిహేను రోజులు ఉంటూండగానే ఈ రోజున వేరే బోర్డు వేయడానికి ఏమి కారణం వచ్చిందో నాకు తెలియదు. కో-ఆపరేటివ్ ఉద్యమం ఈ విధంగా అధికార కేంద్రీకరణక్రింద జరుగుతుంటే న్యాయానికి, ధర్మానికి దూరంగా పోవలసివస్తుంది. ఇకముందు కో-ఆపరేటివ్ ఫారములు పెట్టునపుడు వాటిలోనికి వెళ్ళడానికి రైతులు, ప్రజలు ఇలాంటి పరిస్థితులను చూచి భయపడతారని వేరే తనుకు మనవిచేయ నక్కరలేదు. ఈ రోజున జిల్లా కో-ఆపరేటివ్ ఆర్గనైజేషన్‌లోను, కో-ఆపరేటివ్ ఉద్యమములోను అడుగు అడుగునా ప్రభుత్వం ప్రమేయం పెట్టుకొని కల్పించుకోవడం జరుగుతున్నది. కొన్నిపనులు రిజిష్ట్రారు చేతను, కొన్ని పనులు డిపార్టుమెంటు చేతను చేయించి సర్వాధికారాలు కేంద్రీకరణ చేసే సిస్టములో నడుస్తున్నది. న్యాయాన్ని, ధర్మాన్ని నిర్ణయించడానికి, దేశంలో కో-ఆపరేటివ్స్‌లో ప్రజల మొగ్గు చూపడానికి, ప్రజాస్వామికాన్ని కాపాడడానికి ఎందుకు సెంట్రల్ బ్యాంకుకు ఎన్నికలు పెట్టలేదో నాకు అర్థం కావడంలేదు. కేంద్రీకరణ వైఖరితో బోర్డును ఏర్పాటు చేసి కో-ఆపరేటివ్స్‌ను కలుషితం చేయకుండా Registrar of Co-operatives దగ్గర ఉండి, న్యాయమైన పద్ధతిలో ఎన్నికలు నడిపించి, మెజార్టీగా ఎన్నుకున్నవారిచేత బోర్డును ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని నేను మనవి చేస్తున్నాను.

జిల్లా పరిషత్తు బిల్లు వచ్చిన తరువాత మార్కెటింగు సొసైటీల తాలూకు పొజిషన్ ఏమిటో నాకు బోధపడడం లేదు. ఇవతల సమితులకు అధికారం ఇస్తున్నారు. సమితి ఏరియాలో సమితులు పంపకం చేయమంటారు. పరిషత్తులకు అధికారం అంటారు. పెట్టుబడి వీరు పెడుతున్నారు. లేదా పంపకాలు వారు చేస్తున్నారు. పంపకం సరిగా జరుగక పోవటానికి అవకాశం ఉంది. తాలూకా మొత్తంపైన దాని jurisdiction ఏమిటో, area of operation ఏమిటో ఈ సరికికూడా తెలియకుండా ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. సహకార ఉద్యమం మహత్తరమైనది. దానిపైన ప్రజల భవిష్యత్తు ఆధారపడి

ఉన్నది. అట్టి తరుణంలో దానిని సక్రమపంథాలో నడిపించే ఏర్పాట్లు చేయగలందులకు మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. సుబ్బారావు (బూరుగుపూడి-రిజర్వుడు) : అధ్యక్షా, కో-ఆపరేటివు డిమాండు సందర్భంలో ఒకటి రెండు ముఖ్య విషయాలు ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. నిమ్నజాతులవారిని, వెనుకబడిన జాతులవారిని ఉద్ధరించాలనే ఉద్దేశంతో బ్రిటిషువారికాలంలో ప్రత్యేకమయిన ఫీల్డు లేబరు కో-ఆపరేటివు సొసైటీలను రిజిస్టరు చేయించి తద్వారా లంకభూములను, బంజరుభూములను గ్రామాలలో చెరువులలో ఉండే చేపలుపట్టే హక్కు మున్నగు సౌకర్యములను కలుగజేస్తూ ఉండడం జరిగేది. లంకభూములను నామమాత్రము శిస్తుకి అనగా ఎకరానికి 4-5 రూపాయలు మాత్రమే వసూలుచేసి lease కి ఇస్తూండేవారు. ఇప్పుడు మన ప్రభుత్వంవారు లంకభూములను గ్రామాలలో ఉన్న పెద్ద ధనవంతులు పార్టీలుపడి హెచ్చురేట్లకు పాడుకొన్న మొత్తాలపై average rate చేసి గత మూడు సంవత్సరాలదామాషా రేటు చేసి ఇవ్వడం జరుగుతున్నది. ఇది చాల విపరీతమైన హెచ్చు మొత్తం అవడంవల్ల లేబర్ సొసైటీలలో ఉండే హరిజన మెంబర్ల అభివృద్ధి జరుగుటకుబదులు వారు అనేకకష్టాలకు గురి అవుతున్నారు. వారు పన్నులు కట్టలేక వారి ముంతలు, గిన్నెలు వేలం వేయడం జరుగుతున్నది. కాబట్టి పూర్వం బ్రిటిషువారి కాలంలో వున్న విధంగా లంక భూములను నామమాత్రపు శిస్తుతో సొసైటీలకుఇచ్చి అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను. సొసైటీల ముఖ్య ఉద్దేశం గవర్నమెంటు వారి భూములను lease కు ఇచ్చి తద్వారా జీవనోపాధి కల్పించడం. అయితే వ్యవసాయానికి పెట్టుబడి అవసరం. కాని స్థానిక కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకులు యీ సొసైటీలను చేర్చుకొని అప్పులు ఇవ్వడం జరగడం లేదు. అందువల్ల వ్యవస్థాయమునకు కావలసిన పెట్టుబడిని గ్రామాలలో ఏ పెద్ద రైతునుండో, పెద్దసాహుకారు నుండో విపరీతమైన వడ్డీకి (12% నుండి 10% వరకు) తెచ్చి వ్యవసాయం చేయడం జరుగుతున్నది. అందువల్ల వచ్చే ఆదాయమంతా పెద్ద సాహుకార్లకు ఇచ్చే వడ్డీలకే సరిపోతున్నది. కాని లాభం దొరకటంలేదు. చేనేత కో-ఆపరేటివు సొసైటీలు వ్యాపార పెట్టుబడికి మెంబర్లకు 300-350 రూపాయలు loans ఇవ్వడం జరుగుతున్నది. అంతేకాకుండా పనిముట్లకు 50% సబ్సిడీ యిస్తున్నారు. అదేవిధముగా ఫీల్డులేబరు కో-ఆపరేటివు సొసైటీలలోని మెంబర్లకు వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం 300-350 loans గాను 50% పనిముట్లు కొరకు సబ్సిడీ రూపంలోను ఇవ్వవలసినదిగా మనవి చేస్తున్నాను. అదేకాకుండా విముక్త జాతులకు పశువులను కొనుక్కోడానికి 400 రూపాయలు, 500 రూపాయలు ఉచితముగా ఇస్తున్నారు. అదే మాది

రిగా సొసైటీలలో ఉన్న హరిజన మెంబర్లకు వ్యవసాయమునకు కావలసిన పశువులను కొనుక్కోడానికి ఇచ్చి అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే సొసైటీలలో ప్రెసిడెంటుగా సర్వసాధారణముగా చదువుకొన్న వారు ఉండరు. అందువల్ల గవర్నమెంటు వారితో ఉత్తర ప్రత్యుత్తరములను జరపడములోగాని రికార్డు వ్రాయడములో కాని అనేక లోపాలు జరుగుతున్నాయి. లంకలు గురించిగాని బంజరు భూముల గురించికాని, ఇతర విషయాలను గురించి గాని గవర్నమెంటుకి తెలియపరచుకోడానికి సరియైన చదువులేకపోవడంవల్ల చిక్కులు జరుగుతున్నాయి. సకాలంలో దరఖాస్తు పెట్టుకోలేకుండా ఉన్నారు. అందువల్ల వారిని పూర్తిగా అభివృద్ధి చేయదలచుకుంటే ప్రతి నాలుగు గ్రామాలకు కలిపి ఒక గుమాస్తాను ప్రతి లేబరు సొసైటీని చూడడానికి ఒక సీనియర్ ఇనస్పెక్టరును, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా లేబరు సొసైటీని చూడడానికి ఒక కో-ఆపరేటివు సబురిజిస్ట్రారును ఏర్పాటు చేసి, వారికి తగినప్రోత్సాహం ఇవ్వడం చాలా అవసరం. అది ప్రభుత్వం వెంటనే చేయాలని కూడా నేను మనవి చేస్తున్నాను. లేబరు కాంట్రాక్టు సొసైటీల విషయంలో అక్కడక్కడ కొన్ని సొసైటీలు రిజిస్టరు అయినప్పుడు పదివేల రూపాయల వరకు టెండర్లు లేకుండా వర్కు ఇవ్వడం అనేది ప్రభుత్వం pass చేశారు, అయినప్పటికీ P W.D. వారు Highways Department వారు లేబరు కాంట్రాక్టు సొసైటీలకు ఏ విధమైన పనులు ఇవ్వడం జరగడం లేదు. కారణం నేను P.W.D వారిని అడిగి తెలుసుకున్నాను పదివేల రూపాయల లోపు పనులు లేవని చెప్పడం కద్దు. అందువల్ల కనీసం 25 వేల రూపాయల వరకైనా టెండర్లులేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఇక లేబరు కాంట్రాక్టు సొసైటీలు పనులు చేయవలసివస్తే వారికి డబ్బు కావలసి ఉంటుంది. కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకులు affiliate చేసుకొని డబ్బు యివ్వడం జరగడంలేదు. స్థానికంగా కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకులు అనేక రాజకీయ పార్టీలు, గ్రూపు రాజకీయాలు పురస్కరించుకుని కావలసిన వారిని చేర్చుకుని డబ్బు ఇవ్వడం జరుగుతున్నది. సొసైటీలకు డబ్బు ఇవ్వడంలేదు. అందువల్ల కో-ఆపరేటివు డిపార్టుమెంటువారు కొద్దిమంది భాగ్యవంతులకే డబ్బు దొరుకుతున్నది గాని పేదవారికి ఏ విధమైన న్యాయమూ జరగడంలేదు. బిల్డింగు కో-ఆపరేటివు సొసైటీల వలన భాగ్యవంతులే ఎక్కువగా ఇండ్లు కట్టుకొని అద్దెకు ఇచ్చుకుంటున్నారు గాని పేదవారికి ఏవిధమైన ఉపయోగం లేదని మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** తరువాత శ్రీ రాజగోపాల నాయుడుగారు **co-operative farming** మీద వారి దృక్పథం తెలియజేయడానికి 7 నిమిషాలు అవకాశం ఇస్తున్నాను.

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాటలాడుతూ నిజలింగప్ప కమిటీగురించి వివరించారు. నిజలింగప్పకమిటీ రిపోర్టు కాంగ్రెసుపార్టీకి సంబంధించిన రిపోర్టు, కాంగ్రెసువారు చేసిన రిపోర్టు, దానిని మేము సుతరాము అంగీకరించవలసిన అక్కరలేదు; రెండవది, 1956 వ సంవత్సరంలో ప్లానింగ్ కమీషను ఒక ఎక్స్పర్టు బాడిని ఇకనామిక్ ఇన్వెస్టిగేషనుకు పంపి కో-ఆపరేటివ్ ఫార్మింగు విషయంలో ఇన్వెస్టిగేటు చేయించింది. వారందరు ప్రతి కో-ఆపరేటివ్ ఫార్మింగు సొసైటీ దగ్గరకు వెళ్ళి 15 దినాలు ఉండి ఇన్వెస్టిగేటు చేసిన డేటాను ప్లానింగు కమీషను ద్వారా ప్రచురించిన పుస్తకంలో కో-ఆపరేటివ్ ఫార్మింగు ఫెయిల్ అయినదని చెప్పినారు.

ఒక పొలిటికల్, థియరిటికల్ డాగ్మా కారికిలేదు. ఎకానమిక్ ఇన్వెస్టిగేటర్స్. ఎక్స్పర్ట్స్ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ఫెయిల్ అయినదని చెబుతూ వుంటే దానిని కవరప్ చేయటానికి నిజలింగప్పకమిటి రిపోర్టునుచూపి దాని ద్వారా ఈ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ వుండాలని దేశంలో అందరికి చెబుతున్నారని విశ్వసిస్తున్నాను. కో-ఆపరేటివ్ ఫార్మింగ్ అనేది స్వేచ్ఛాయుతంగా వుండబోతున్నదని కో-ఆపరేటివ్ మంత్రిగారే కాకుండా ప్లానింగ్ మంత్రిగారు కూడా చెబుతున్నారు. అసలు స్వేచ్ఛ అంటే ఏమిటి? హక్కులన్నీ వుండబోతున్నాయా? ఓనర్ షిప్ అంటే ఏమిటి? అనేవిషయాలను పరిశీలించాలి. ఓనర్ షిప్ అంటే టైటిల్ డీడ్ ఒకటి వుండాలి. మేనేజిమెంటు వుండాలి. ఎన్జాయ్ మెంట్ వుండాలి. ఈ మూడు ఎలెమెంట్స్‌కు ఎప్పుడు వుంటాయో అప్పుడే అది ఓనర్ షిప్ కాని ఏదో కాగితాలమీద, ఇంట్లోవుంటే, లాండ్స్ ఇతరులకు ట్రాన్స్‌ఫర్ అయితే దానిని ఓనర్ షిప్ అని మేము అంగీకరించటం లేదు. ఈ నాడు కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌కు సంబంధించి ఎలాటి నిర్బంధము లేదని వారు చెబుతున్నారు అది నిజమా అని ప్రశ్నిస్తున్నాను. 'ది హైదరాబాద్ టెనన్సి అండ్ ఎగ్రికల్చరల్ లాండ్ యాక్ట్ 1950' సెక్షన్ 70 లో ఈవిధంగా వుంది.

"Section 70:•If not less than two-thirds of the total number of land-holding rights in (holdings below the family holding) in a village or contiguous villages and holding between them not less than two-thirds of the aggregate area comprised in all such (holdings below the family holding) in the village or contiguous villages, apply jointly to the Collector in the prescribed form for the establishment of a Co-operative Farm, the Collector shall, by notice require all the landholders holding the remainder of such (holdings below the family holding)

in the village or contiguous villages to show cause why a Co-operative Farm comprising all the lands included in all the (holdings below the family holding) in the village or contiguous villages be not established and constituted.

Section 71: The Collector shall in accordance with the prescribed procedure hear the objections of the land-holders who may desire to be heard, and after hearing them, he shall, unless he is satisfied that it is not in the best interests of the persons affected, order that a Co-operative Farm consisting of all the lands comprised in the (holdings below the Family holding) in the village or contiguous villages be established.

Section 74 : When a Co-operative Farm has been registered under section 73, all lands comprised in the (holdings below the family holding) in the village or contiguous villages held by any land-holders shall, for so long as the registration of the Co-operative Farm is not cancelled, be deemed to be transferred to and held by the Co-operative Farm, which shall thereupon hold such land for the purposes of agriculture or of the development of cottage industries.

Section 75 : When any land-holder, who holds (a holding below the family holding) in a village or contiguous villages in which a Co-operative Farm has been registered is unwilling to join the Farm, he shall, on an application made to the Collector in that behalf within three months of the grant of the certificate of registration, be entitled to be paid such compensation on such principles and in such manner as may be prescribed for his interests in the land mentioned in Section 74 and thereupon all his interests in such land shall stand transferred to and be vested in the Co-operative Farm and he shall cease to be a member of the Farm."

ఇందులో కి వంతులమంది అంగీకరిస్తే కలెక్టరు తప్పని సరిగా మూడవ భాగస్థుని చేరాలని అంటే అతడు చేరాలని, అతడు అలా కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌లో చేరను అని అంటె అటువంటివారు అప్లికేషన్ పెట్టుకొన్న తరువాత, రిజిష్టర్ సర్టిఫికెట్ ప్రాడ్యూస్ చేసిన తరువాత వారి భూమికి కాంపెన్‌సేషన్ తీసుకోవలసినదే కాని వారి భూమిని తీసుకొనటానికి వీలులేదని ఆ చట్టములో వుంది.

It extends to the whole of the Hyderabad State. It shall come into force at once.

అది కాంగ్రెసువారు చేసిన యాక్టు. దానిలో నిర్బంధం లేదా అని అడుగుతున్నాను. అసలు కో-ఆపరేటివ్ ఫార్మింగు అనే దానికి బేసిస్ ఏమిటంటే 'రైతులనేవారికి వ్యవసాయం అంటే ఏమిటో తెలియదు. వారు వ్యవసాయాన్ని సరయిన ప్రమాణంలో వుంచలేదు. అందుచేత వారి దగ్గర నుండి మేనేజిమెంటును తీసుకొని మళ్లీ మేనేజిమెంట్ పెట్టాలి' అనేది, దానివల్ల ఈ ప్రభుత్వానికి ఉద్యోగస్థులమీద ఎక్కువ విశ్వాసం వున్నట్లు స్పష్టపడుతుంది. కాని తరతరాలనుండి వ్యవసాయం చేస్తున్న రైతులపట్ల విశ్వాసం లేకుండా వారి చేతుల్లో వుండే భూమిని తీసుకొని ఇతరులచేతుల్లో పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. భూమిని ఇతరుల చేతులో పెట్టినంతమాత్రాన ఎక్కువగా పండదు. ఎక్స్‌పర్ట్స్ లార్జ్ స్కేల్ ఫార్మింగువల్ల చాలనష్టం వస్తుంది, తప్పని సరిగా దిగుబడి తగ్గిపోతుందని చెప్పారు టైమ్ తక్కువగావుంది కనుక ఆ వివరాలజోలికి నేనిప్పుడు పోదలచుకోలేదు. కాని ఈ ప్రభుత్వం రైతులమీద అవిశ్వాసంతో ముందుకు వెళుతున్నదని, అది తప్పని నేను చెబుతున్నాను. రాజుగారనే ఆయన వేయి అరటికాయలు పండించారని ఆయనను జవహర్‌లాల్ నెహ్రూగారివద్దకు తీసుకువెళ్ళారు. ఈ యాక్టును దృష్టిలో పెట్టుకొంటే ఎవరూ కో-ఆపరేటివు ఫార్మింగులో చేరరు. కనుక వారంవరనూ లాలోచీ చేసి కో-ఆపరేటివు ఫార్మింగులోనికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అది సైంటిఫిక్ మెథడేనా అని సైన్స్ తెలిసినవారిని నేను అడుగుతున్నాను. ఈనాడు శంఖుచక్రాపురం అనే కో-ఆపరేటివు ఫార్మింగు సొసైటీని పెడితే వారికి లక్షరూపాయలు లోన్ ఇచ్చి, దానితోపాటు 60 వేలరూపాయలు సబ్సిడీ ఇచ్చారు.

Are you going to subsidize agriculture or are you going to encourage individual peasantry to produce more and more and to compete as between themselves? I am asking this question. That must be answered soon.

రాజుగారివలె సాగుచేస్తే అటువంటివారికి కన్సెషన్ ఇవ్వాలి. రెవిన్యూ వేచేసే విషయంలో కన్సెషన్ ఇవ్వాలి సబ్సిడీ ఇవ్వాలి. వారికి కావలసిన డబ్బు అంతా ఇవ్వాలి. అలా ఎన్‌కరేజ్ చేస్తే ఎవరయినా ఎక్కువ ప్రొడ్యూస్ చేయుటానికి వీలుంటుంది. 86 వ సెక్షన్‌లో ఇలా వుంది.

Section 86 (2): Without prejudice to the generality of the foregoing provision the prescribed concessions and facilities may include—

(a) reduction of land revenue;

(b) reduction of or exemption from agricultural income-tax.

(c) free technical advice from experts employed by the Government;

(d) financial aid and grant of subsidies and loans with or without interest. and

(e) priority in irrigation from State irrigation works,

ఇన్ని ఫెసిలిటీస్ కో-ఆపరేటివ్ ఫార్మింగుకు ఇస్తామని చెబుతున్నప్పుడు ఆ ఫెసిలిటీస్‌ను రైతులకు ఎందుకు ఇవ్వరు? ఎందువల్ల ఇండివిడ్యువల్ రైతుల మీద నమ్మకం లేదు? అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను మేము సర్వీస్ కో-ఆపరేటివ్‌కు వ్యతిరేకంగా లేము. సర్వీస్ కో-ఆపరేటివ్స్ చాలా అవసరం,

We are not for co-operative joint farming. We are not for collective farming as organized at Kolleru, where the peasants have been deprived of their lands; we are not against State farming also. We are for co-operative better farming where service Co-operatives are necessary and they should not be a stepping stone for Co-operative joint farming,—where we are going to lose our rights, our management and enjoyment and true rights,—inherent rights, and individual rights are going to be transfered which is alien to our country and also our traditions.

అందుచేత నేను ఈ ప్రభుత్వానికి ఒకటే విషయం మనవి చేయదలచుకొన్నాను. ఇండివిడ్యువల్ రైతులమీద విశ్వాసం ఉంచి, వారందరకూ కావలసిన సౌకర్యాలు కలుగచేయవలసిందిగా చెబుతున్నాను. సర్వీస్ కో-ఆపరేటివ్స్ అని పెట్టారు.

They are going to become coersive. The Government are going to make co-operation into coercion. They are making co-operative societies coercive societies. I will state one example.

లార్జ్‌సైజ్ సొసైటీస్ అని పెట్టారు. ఈనాడు గోడౌన్స్ కట్టమంటున్నారు. ఈ గోడౌన్స్‌కు 10 వేల రూపాయిలు, 20 వేల రూపాయిలు ఇస్తున్నారు. దానిలో కొంత సబ్సిడీగా, కొంత అప్పుగా ఇస్తున్నారు. ఈనాడు రైతులు అప్పులు తెచ్చుకోవాలంటే. క్రెడిట్ లిమిట్‌లో బారోయింగ్ అనే

దానిని తెచ్చి ఇంత అప్పు తెచ్చుకొన్నారు కనుక ఇక ఇవ్వటానికి వీలులేదని చెబుతున్నారు. ప్రాపర్టీని సెక్యూరిటీగా పెట్టినప్పటికి బారోయింగ్‌ను తెచ్చి క్రెడిట్ లిమిట్‌లోనే తగ్గిస్తున్నారు. అలాగే కో-ఆపరేటివ్ ఇర్రిగేషన్ సొసైటీల విషయం చూస్తే వారు ఒక బావి త్రవ్వితే అది సక్రమంగా పడకపోయినా ప్రభుత్వానికి డబ్బు కట్టవలసివస్తుంది. నేను ఒక విషయం మనవిచేస్తాను. కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌లో ఏవిధమైన సౌకర్యములు కావలసివచ్చినా వాటిని సర్వీస్ కో-ఆపరేటివ్స్ ద్వారా తెచ్చుకొనడానికి వీలున్నది. ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. ఒక ఎకరం భూమి ఉందనుకోండి. ఆ ఎకరానికి విత్తనాలు కావలసివుంటుంది అనుకోండి. అలాగే 20 ఎకరాల భూమి ఉన్నా విత్తనాలు కావలసివుంటాయి. కాని ఒక ఎకరం భూమికి ఎంత విత్తనం కావాలో అంతే విత్తనం 20 ఎకరాలకు సరిపోదు 20 రెట్లు కావలసివుంటుంది. అలాగే వాటర్ ఒక ఎకరానికి ఎంత కావాలో 20 ఎకరాలకు అంతే సరిపోదు. అటువంటివా టన్నిటినీ మనం సర్వీస్ కో-ఆపరేటివ్స్ ద్వారా తెచ్చుకొనేదానికి వీలుంది Service co-operatives,—not as stepping stone for co-operative farming but only to render service to the peasants and not to coerce them into co-operative farming. Such societies, we want.

Thank you, Sir.

*శ్రీ పి. నరసింహఅప్పారావు (పాలకొండ) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ, ఒక్క విషయము మాత్రము వారి దృష్టికి తేదలచుకున్నాను. శ్రీకాకుళం జిల్లా విడదీయబడి యిప్పటికి సుమారు పది సంవత్సరములు కావచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోనివి అయిదు తాలూకాలు విశాఖపట్టణం District Co-operative Bank jurisdiction క్రింద ఉండేటట్లు ఏర్పాటుచేశారు. ఈ 10 సంవత్సరములనుంచి ఆ అయిదు తాలూకాల ప్రజలు ఆ Co-operative Bank ను గురించి ఏమేమి యిబ్బందులు పడుతున్నారో Co-operative Minister గారు ఆలోచించినట్లు లేదు. మనకు ఇప్పుడు ఉన్న కో-ఆపరేటివ్ మంత్రిగారైన చంద్రమౌళిగారు మద్రాసులో ఉన్నప్పుడు కూడ మంత్రిగానే ఉండివచ్చారు. అందువల్ల co-operative ఉద్యమము, దానికి సంబంధించిన సంస్థయొక్క అనుభవాలు వారికి ఎక్కువగ తెలిసే ఉంటుంది గనుక, మరల నేను యిప్పుడు చెప్పనక్కరలేదు. ఇప్పుడు మనకు ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవయ్యగారు, ముఖ్యమంత్రి కాకముందు Co-operative portfolio తీసుకుని ఉన్నారు. ఆ రోజులలోనే మా జిల్లాలోని అయిదు తాలూకాలు విశాఖపట్టణము బ్యాంకునుంచి విడదీయాలని కోరుతూ

వచ్చాము. మాకు చాలా యిబ్బందిగా ఉన్నదని వారితో చెబుతూ వచ్చాము. వారు ఆ రోజులలోనే విడదీస్తానని వాగ్దానము చేశారు. కాని యింతవరకు విడదీయలేదు. తూర్పుగోదావరి జిల్లాలో మాదిరిగా మా జిల్లాలోని తాలూకాలు మా జిల్లాలోని బ్యాంకుకు affiliate చేస్తే మాకు సౌకర్యముగ ఉంటుంది. మా శ్రీకాకుళం జిల్లాలోని అయిదు తాలూకాలకుగాను ఎంతడబ్బు ప్రభుత్వము కేటాయించినదో లెక్కచూడవలసి ఉంటుంది. Large Societies అన్నీ విశాఖపట్టణము బ్యాంకు క్రింద పెట్టారు. మా అయిదు తాలూకాలకు ఒక్క Large Society అయినా ఇవ్వలేదు. ఇది ఎంత అన్యాయమో గుర్తించినట్లు లేదు. Loans గురించి అయితే నేమి, manures గురించి అయితే నేమి ఎన్నోవిధములుగ యిబ్బందులు ఉంటున్నవి కాబట్టి మా శ్రీకాకుళం జిల్లా యొక్క అయిదు తాలూకాలు మొత్తముగ చేర్చి ఒకటి చేయండి, లేకపోతే వాటిని వేరుచేసి మాకు వేరే బ్యాంకునైనా ఏర్పాటుచేయండి. అంతకంటె మేము వేరే కోరడము లేదు. మా అయిదు తాలూకాలలోను కూడ రైతులు ఉన్నారని గుర్తించాలి. ఇతర తాలూకాల రైతులకు ఉన్న అవసరములు మా అయిదు తాలూకాల రైతులకు కూడ ఉన్నవి. ఇతరులు కోరుతున్న ఆర్థిక సౌకర్యాలు, loans, ఎరువులు అన్నీ కూడ కావాల్సి ఉంటాయని మంత్రి గారికి తెలియదా ? వాళ్ళందరికీ యిచ్చే facilities మా అయిదు తాలూకాల రైతులకు అందడములేదు గనుక వారికి మాత్రము ఎందువల్ల ఇవ్వకూడదు ? అందువల్ల మాకు separate గా బ్యాంకు పెట్టి, ఆ అయిదు తాలూకాలను వెనువెంటనే విడదీయమని కోరుతున్నాను

మరొక విషయము. ఈ Co-operative Department కు సంబంధించి compulsory గా కొన్ని రూల్సు పెట్టాల్సి ఉంటుంది. Co-operative Banks కు ఎల్లప్పుడు ఒకరే ప్రెసిడెంటుగా ఉండి monopolise చేస్తున్నట్లుగా ఉన్నది. ఎవరు ప్రెసిడెంటుగా ఉంటారో, వారు ఉన్నంతకాలము వారు ఇష్టము వచ్చినట్లు పరిస్థితులు నడుస్తూ ఉంటాయి. ఎన్నాళ్లు ఎవరైతే ప్రెసిడెంటుగా ఉంటారో, అన్నాళ్ళు మార్పులేకుండా ఉంటుంది. అందువల్ల ఈ విధానమును మార్పుచేయవలసి ఉన్నది. 24 గంటలూ ఒకరే ఉంటే, వారికి యిష్టమువచ్చినట్లుగా వ్యవహరిస్తుంటారు. ఇందులో చాలా మందికి ఇబ్బందులు కలుగుతూ ఉన్నవి. అందువల్ల ఒక్కొక్క సారి ఒక్కొక్క ప్రెసిడెంటు అయిదు సంవత్సరములో, లేక మూడు సంవత్సరములో ఉండే టట్లుగా ఒక period నిర్ణయించి ఏర్పాటుచేస్తేనే గాని, ఈ సంస్థలు బాగు పడవు. వ్యక్తులు మారుతూ ఉంటేనే ఈ సంస్థలు బాగుపడేది. లేకపోతే ఇందులోకి politics ప్రవేశిస్తున్నది గనుక ఈ విధానము తక్షణము మార్పు

చేయాలని అంటున్నాను ఇప్పుడు ఉన్న పద్ధతిమాత్రము ఏమాత్రము బాగుగ లేదని మనవిచేస్తున్నాను. ఆ విధముగ చేయకపోతే ఇవి అక్కరలేదనే చెప్పవచ్చు ప్రజలకు ఉపయోగించవు గనుక ఈ విధంగా చెప్పవలసివచ్చింది. విశాఖపట్నము మార్కెటింగు సొసైటీ పెట్టి ఇప్పటికి 15 సంవత్సరములు అయినది. దానికి ప్రెసిడెంటుగా ఈ 15 సంవత్సరములనుంచి నేనే ఉంటున్నాను. మేము అందులోనివారము గనుక సామాన్యముగ ఆ పదవిని విడిచిపెట్టకమునకు యిష్టము ఉండదు మాకేకాదు ఎవరికైనను కూడ ఆవిధంగా కాకుండా, ఇంత టరమ్ అని ఒకరూలుపెట్టిన, ఇది అన్నిసంస్థలకు వర్తించేటట్లుగా చేస్తే చాలా ఉపయోగకరముగ ఉంటుంది.

తరువాత మరొక ముఖ్యమైనవిషయము ఉన్నది. ఈ Co-operative department head గా I. A. S. వారిని వేస్తున్నారు. వారిని వేయడము వల్ల డిపార్టుమెంటులో పనిచేసేవారికి నిరుత్సాహము పెరుగుతుంది. ఈ Co-operative సంస్థలకు I A S. వారికి ఎలాంటి సంబంధము ఉండదు. I. A. S. వారిని వేస్తేమటుకు ఈ ఉద్యమము విషయము ఏమి తెలుస్తుంది? డిపార్టుమెంటులో పనిచేసేవారికే ఈ ప్రమోషనులు వగైరాలు ఇస్తూంటే వారు మరింత ఉత్సాహముతో పనిచేసే అవకాశములు ఉన్నవిగనుక I. A. S. వారిని వేయవద్దని మనవిచేస్తున్నాను. ఈ విధముగ I. A. S. వారిని వేయడము మన ఒక్క State లోనే ఇతర రాష్ట్రాలలో ఆ విధముగ జరగడము లేదు, మంత్రిగారు ఈ విషయమును గురించి పరిశీలించాలని అంటున్నాను.

ఆఖరు విషయము ఆంధ్రప్రదేశ్‌లో Junior Inspector గా పనిచేస్తూన్నవారు, ఇతరులు చేరి సుమారు ఐదువందలమంది ఉన్నారు. వీరినందరినీ ఈ మధ్య తీసివేశారు. ఒకటి, రెండు, మూడు సంవత్సరములు ఈ డిపార్టుమెంటును నమ్ముకుని పనిచేసేవారిని తీసివేశారు వారిస్థానములో training అయినవారిని వేశారు. తీసివేసినవారికి కూడా training ఇచ్చి, వారికికూడ ఉద్యోగాలు యిచ్చేటట్లు చేయాలని కోరుతూ ఉన్నాను. ముఖ్యంగా మా శ్రీకాకుళంలోని ఆ అయిదు తాలూకాలు విడదీసి, వేరే బ్యాంకును ఏర్పాటు చేయటానికి మంత్రిగారు మరచిపోకుండా శ్రద్ధతీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## (*Sri P. Narasinga Rao in the Chair*)

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్): అధ్యక్షా, ఈ డిమాండు పైన ఇంతవరకు మాట్లాడిన గౌరవసభ్యులు అందరుకూడ ఈ Co-operative సంస్థల functioning లో చాలా defects ఉన్నవి, వీటికి rectify చేయాలని చెప్పిన సంగతి మంత్రిగారు గుర్తించారని అనుకుంటున్నాను. ఈ పార్టీ,

ఆ పార్టీ అనే విచక్షణ లేకుండా అన్ని పార్టీలవారుకూడ చెప్పారు. మంత్రిగారు ఇచ్చిన speech లోనే ఇందులో defects ఉన్నవి, వీటిని rectify చేయాలని ఒప్పుకున్నారు. ఈ Co-operative ఉద్యమము ఎన్నో ఉన్నత ఆశయాలతో ఆరంభించబడింది. దానికి వ్యతిరేకముగ జరుగుతున్నవి అంటే, ఇది ప్రభుత్వానికి తెలిసి జరుగుతున్నవా లేక తెలియకుండా జరుగుతున్నవా అనేది ఆలోచిస్తే, మంత్రిగారికి అందిన రిపోర్టుయే చెబుతున్నది ఇందులో కొంతమంది స్వార్థపరులు చేరడమువల్ల, వారియొక్క స్వలాభాలకోసము ఈ movement ను ఉపయోగించుకుంటున్నారు. ఈ విధానము ఈ ఉద్యమమునకు ఉన్న ఉన్నత ఆశయాలకు వ్యతిరేకముగ జరుగుచున్నది, దీనిని అరికట్టించాలని వ్రాయబడింది. అంతేకాకుండా, ఈ ఉద్యమము ముందుకు పోవాలంటే, ప్రజలను ఆర్థికముగా బాగుచేయాలని ప్రభుత్వానికి నిజముగ మంచి ఉద్దేశ్యము ఉంటే, ఇందును గురించి రాజకీయ భేదాలు, పార్టీ విభేదాలు, కులమత విచక్షణ ఉండకూడదని మొదట principle గా పెట్టుకుని, దీనిని ప్రభుత్వము నడిపించాలి అందుకు భిన్నముగా జరుగుతూంటే, ఈ ఉద్యమమువల్ల లాభములేదు. ఇందునుగురించి ప్రభుత్వము ఖర్చుచేసే సొమ్ము వృథా అనే చెప్పవచ్చు గత అసెంబ్లీ సమావేశములోను తరువాత అవకాశము ఉన్నప్పుడల్లా, ఈ విషయమును గురించి మంత్రిగారి దృష్టికి తేవడముకూడ జరిగింది. మంత్రిగారు మాట్లాడేటప్పుడు 'which is under way' అని కూడ అన్నారు. ఇక్కడ తెలంగాణాలోను, ఆంధ్రలోను ఈ Co-operative functioning లో చాలా భేదాలు ఉన్నవి, ఇది చాలా ప్రధానమైన సమస్య గనుక చెబుతున్నాను. ఇక్కడ తెలంగాణాలో ఉన్న సౌకర్యాలు ఆంధ్రలో లేవు. అప్పు కావాలంటే ఆంధ్రలో property security పెట్టాలి. శిస్తుమీద అప్పు ఇవ్వాలి. తెలంగాణాలో అట్లా అక్కర లేదు. సులువుగా అప్పులు దొరకుతున్నవి. ఈ విధానమువల్ల రైతులు ఒక ప్రాంతములో ఇబ్బందిపడుతున్నారు. మరొక ప్రాంతములో సుఖపడుతున్నారు. రెండు ప్రాంతములు ఒకరాష్ట్రములో చేరియున్నప్పుడు, ఈ భేదాలు లేకుండా రెండు యాక్టులను సమన్వయపరచి, ఒక Integrated Act ను తేవడము మంచిది. ప్రస్తుతము ఉన్న చట్టమువల్ల కొంతమంది స్వార్థపరులు ఇందులో చేరి, ఇతరులను రానివ్వకుండా చేస్తున్నారు. ఇప్పటికి రెండు సంవత్సరములకు ముందే కేంద్రప్రభుత్వమువారు Model bye-laws ను పంపించారు. వాటిని amend చేయమని చెప్పారు. చేస్తాము, చేస్తామని ప్రతిసారిన్ని మంత్రిగారు వాగ్దానములు చేస్తూనే వస్తున్నారు. ఇంతవరకుచేసినది ఏమీ కన్పించదు. కారణము ఏమిటో తెలియదు. ఇక మీదట అయినా స్పష్టముగ ఫలానా టైములోగా చేస్తాము అని అయినా చెబితే సంతోషిస్తాము. ఈ చట్టములను సమన్వయ పరచి, Comprehensive గా ఒక చట్టమును యింతవరకు

తీసుకొని రాకపోవడంవల్ల, రైతులు ఎంతో ఇబ్బందులు పడవలసి వస్తున్నది. ఇంతకంటే ఎంతో చిన్నరాష్ట్రాలు, పంజాబు, పెప్సూ కలిపారు. అలాంటివి కూడ చట్టములు సమన్వయపరచి, సవరించుకోగలిగినవి. మనరాష్ట్రము ఆమాత్రము ఎందువల్ల చేయలేకపోతున్నదో అర్థము కావడములేదు. మనము ప్రజలయొక్క ఆర్థికపరిస్థితులు బాగుచేయాలని అనుకుంటున్నప్పుడు, ఈ సవరణచట్టము చాలా అవసరము. Regional Committee కూడ పదే పదే తెలియజేస్తున్నది. ప్రస్తుత విధానము ఆంధ్రులలో మాత్రము చాలా అద్వాన్నముగ ఉన్నది. Audit చేసిన Central Banks కు Audit Certificates యింతవరకు ఇవ్వలేదు. అందువల్ల మాకు అప్పులు యివ్వటానికి వీలులేకుండా పోతున్నది. Agricultural Societies కు ఉద్యోగస్థులే అధ్యక్షులుగా ఉండడము జరుగుతున్నది. ఇదిచాలా అన్యాయమైన విధానము. Regional Committee వారు చెప్పినప్పటికినీ చేయకపోవడమువల్ల, ఎవరో ఒక ఆయన సత్యాగ్రహముకూడా చేస్తానని అంటున్నారు. ఈ Co-operative సంస్థల కొరకు లక్షలకు లక్షలు ప్రభుత్వముయొక్క ఖజానాలోనుంచి ఖర్చు చేస్తున్నారు. చిట్టచివరకి ఏదోవిధముగ Regional Committee చెప్పిన తరువాత ఎసెంబ్లీలో గౌ. సభ్యులు ఇరుపక్షములవారు విమర్శలుచేసిన తరువాత ఒక Advisory Committee ని వేశారు. ఇందులో nomination పద్ధతి పనికి రాదని All India సహకారసంఘము కోరింది. ప్లానింగు కమిషనువారుకూడ సూచించారు. దీనికి Democracy ని అనుసరించిన పద్ధతి ఉండాలికాని nomination పద్ధతి కూడదని చెప్పినప్పుడు, మంత్రిగారు దీనిని గుర్తిస్తారని ఆశిస్తున్నాను. 170 మాగాణి సొసైటీలు ఉంటే, అందులో అన్నీ nominations చేశారు పోనీ, ఈచేసే nomination అయినా అందరి సమక్షములో చేశారా? అదికూడాలేదు. ఉదాహరణకు భువనగిరి మార్కెటింగ్ సొసైటీ విషయం చెప్పుతాను. దాంట్లో అందరిని కాంగ్రెస్ వాళ్ళనే nominate చేసినారు. అందులో ఉండే 12 మంది సభ్యులలో 6 గురిని రైతు ప్రతినిధులుగా nominate చేశారు. వారంతా కాంగ్రెసుపార్టీ సభ్యులే అందులో ఒకరు ఒక వ్యాపారి కూడాను. Rural Banks లోను, large scale societies లోను, marketing societies లోను, వీటన్నింటిలో కూడా ప్రభుత్వము ఎక్కువగా కాంగ్రెసు వాళ్ళనే nominate చేస్తున్నారు. ఒక ప్రక్కనేమో ఈ సొసైటీలలో రాజకీయ పార్టీలు ఉండకూడదని, చెప్పుతూ, రెండవప్రక్కనేమో, nominations ద్వారా తమ పార్టీవారిని ప్రవేశ పెడుతున్నారు. ఈ సహకార రంగములో న్యాయంగా ఉండవలసిన ఎన్నిక పద్ధతికి బదులు, nominations ద్వారా చేయడం పరిపాటి అయిపోయింది. ఈ nominations ను అవకాశంగా తీసుకొని తమకు ఇష్టమైనవారిని తీసుకొని, తమకు ఇష్టంలేని

వారికి అందులో చోటు లేకుండా చేస్తున్నారు. ఈ విధంగా సహకార సంస్థలలో అంతా రాజకీయ పార్టీలు తీసుకువచ్చి వాటన్నింటిని కాంగ్రెసుపార్టీ వశము చేసుకొంటున్నారు. ఇదేమీ సరియైన పద్ధతికాదు. ఈ విధంగా చేయడం వల్ల ఆ సొసైటీలు సక్రమంగా పనిచేయక పోవడమే కాకుండా, వాటివల్ల అందరి ప్రజలకు సమానమైన అవకాశాలు, ప్రయోజనం పొందడానికి వీలు వుండదు. అందువల్ల ఈ సహకార సంస్థలలో రాజకీయాలు తీసుకోరాకూడదని, nominations ద్వారా కాకుండా ఎన్నిక ద్వారానే సభ్యులను తీసుకొనే పద్ధతినే అనుసరించేటట్లు చేయవలెనని, అంతవరకు ఏటివల్ల ప్రజలకు న్యాయం జరగడానికి గాని, సమానమైన ప్రయోజనాలు పొందడానికి గాని వీలుండదని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఆంధ్రలో ఉండేటటువంటి marketing societes అన్నికూడా nominated boards చేతులలోనే ఉంటున్నాయి. తరువాత ఈ marketing societies ఎరువుల పంపకం చేస్తున్నాయి. దీంట్లో చాలా అన్యాయం, అక్రమం జరుగుతున్నది. ఇదివరకు ఎరువుల వర్తకులవద్ద కొనేవారు. ఇప్పుడు ఈ సొసైటీలకు ఈ ఎరువుల distribution ఇచ్చిన తరువాత, వీటి rates black-marketలో బాగా పెరిగిపోయినాయి. ఈ విషయం గురించి మాజీ మంత్రి మన తిమ్మారెడ్డిగారే 1959 నవంబరు 9 తేదీన నంద్యాలలో మాట్లాడుతూ ఇదేమాట చెప్పారు. వారు మంత్రిగా లేనప్పుడు చెప్పినటువంటిదికాదు. అప్పుడు వారు మంత్రిగానే ఉన్నారు. మంత్రి పదవిలో ఉండే, వారు ఈ విధముగా వర్తకులవద్ద ఉన్నప్పటికంటెను, ఈ marketing societiesలకు ఎరువుల పంపకం మార్చిన తరువాత, వీటి rates black-market లో చాలా పెరిగినాయని చెప్పారు. మొదట వర్తకులవద్ద 38 రూపాయలు అమ్మో sulphate బస్తా, ఇప్పుడు సొసైటీలలో 65 రూపాయిలు ఇచ్చి కొనవలసి వస్తున్నదంటే, పరిస్థితి ఏ విధంగా ఉన్నదో మీరే ఆలోచించుకోవచ్చు. పైగా, గ్రామాలలో ఉండే రైతులు ఈ సొసైటీలు ఉండేచోటికి, headquarters కు పోయి ఎరువులు తీసుకోవాలంటే, చాలా ఇబ్బందిపడుతున్నారు. కనుక గ్రామ సంఘాలు ఏర్పాటుచేసి, ఆ గ్రామ సంఘాలకు ఎరువుల పంపకం అప్పచెప్పితే, గ్రామాలల్లో ఉండే రైతులకు బాగా అందుబాటులో ఉంటుంది. వారు సులభముగా ఎరువులు తీసుకోగలుగుతారు. ఈ విషయం గురించి గత సంవత్సరమే మంత్రిగారు ఆలోచిస్తామని అన్నారు. ప్రభుత్వదృష్టికి ఈ విషయం ఎన్నోసార్లు, పదేపదే తీసుకురావడం జరిగింది. ఇప్పుడు ఈ ఎరువుల distribution కొరకు Ad hoc Committees ను వేస్తున్నారు. వాటికంటెను Village Societies కు ఇంత quota అని ఇస్తే ఆ Societies వెంటనే ఎరువులు రైతులకు అందజేయడానికి వీలుంటుంది. సహకార సంస్థలలో ఈ ఉన్నత ఆశయాలు ఈ విధంగా అమలుజరగాలి అంటే, ప్రభుత్వము పట్టించుకోకుండా ఉంటున్నది.

అసలు ఈ సొసైటీలలో nominations చేయవలసిన అవసరమే లేదు. అలాంటప్పుడు అక్కడ కూడా nominations చేసి పార్టీలు కల్పిస్తున్నది. పోనీ ఆ nominations లో కూడా అన్ని పార్టీలు ఉన్నాయా అంటే అది కూడా లేదు వారు చెప్పినటువంటి ఉన్నతాశయాలు ఏవైనా పాటిస్తున్నారా అంటే లేదు. ఇతరులు చెప్పే suggestions ఏవైనా తీసుకొంటారా అంటే, అది కూడా చేయడం లేదు. ఇప్పుడు ఈ Co-operative Societies లో జరుగుతూ ఉండే అక్రమాలు, అన్యాయాల గురించి చెప్పవలసివస్తే, ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు. ఇప్పుడు ధాన్యం మీద అప్పులు ఇస్తున్నారు. కాని చాలా చోట్ల ధాన్యము లేకుండానే, ధాన్యము అక్కడ పోయకుండానే, అప్పులు ఇవ్వడం, తీసుకోవడము - జరుగుతున్నది ఒక సందర్భములో Reserve Bank Inspector ధాన్యముమీద అప్పు ఇచ్చిన సందర్భం గురించి కోవూరులో తనిఖీ చేయడానికి వచ్చినప్పుడు, అక్కడ ధాన్యము ఉన్నదా లేదా అని ఆ గాదెలు ఎక్కి చూడాలంటే, దానికి నిచ్చెన లేకుండా తీసివేసి ఆయన ఎక్కకుండా చేశారు. ఈ విధంగా ధాన్యం పోయకుండానే, ధాన్యం మీద అని చెప్పి 30, 40 వేల వరకు అప్పులు తీసుకొన్నారు. కాని, అటువంటి విషయాలలో డిపార్టుమెంటు ఏమీ చేయకుండా ఉన్నది. ప్రభుత్వము ఏమీ జోక్యం కలుగజేసుకోవడం లేదు. ఈ విధంగా చాలా మందికి అక్రమంగా అప్పులు ఇవ్వడంవల్లను, వారు ఆ అప్పులు మరల తీర్చకపోవడంవల్లను, Central Banks కు రావలసిన డబ్బు రాక, వాళ్ళు Reserve Banks కు చెల్లించవలసిన డబ్బు చెల్లించకపోవడంచేత, ఆ అప్పులు అట్లే నిలిచిపోయినందువలన, Reserve Bank వారు further loans యివ్వకుండా ఆపివేయడం జరుగుతున్నది. దానివలన Central Banks మరల ప్రజలకు అప్పులు ఇచ్చే స్థితిలో లేకుండా అయిపోతున్నాయి. అంటే, దీనివలన న్యాయంగా అప్పులు తీసుకొని; న్యాయంగా చెల్లించేవారికి కూడా అప్పులు దొరకక ఈ Banks వల్ల ఉపయోగంలేకుండా పోతూ ఉన్నదన్నమాట, ఈ అప్పులు సక్రమంగా వసూలు అయ్యే విషయంలోగాని, Central Banks సక్రమంగా నడిచే విషయంలో గాని ప్రభుత్వము ఎట్టి శ్రద్ధ తీసుకోవడం లేదు. ప్రతి చోట అనవసరంగా జోక్యం కలుగజేసుకొని అవి సక్రమంగా, న్యాయంగా నడిచే పద్ధతి లేకుండా చేస్తున్నారు Marketing Societies లో వాళ్ళ పార్టీ వాళ్ళు తప్ప, ఇతర పార్టీవాళ్ళు వచ్చేదానికి ఎక్కడైనా ఒకచోట అవకాశముంటే, అక్కడ stay orders ఇస్తారు. వీటిలో ఉన్నత ఆశయాలను అమలు పరచాలంటే, ఇప్పుడు ఉన్నటువంటి nominations పద్ధతి సాధ్యమైనంత త్వరగా తీసివేసి, ఇవి నిజమైన spirit తో పని చేసేటట్లు వీటిని పునర్నిర్మాణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. వీటిలో రాజ

కీయాలు ఏమాత్రము తీసుకురాకూడదు. అన్ని పక్షాలవారికి, అందరి ప్రజలకు సమానావకాశాలు ఉండేటట్లుచేయాలి ఇకమీదనైనా ఈపద్ధతి తీసుకరావాలని కోరుతున్నాను. తరువాత joint farming అంటే సమిష్టి వ్యవసాయము చాలా మంచిదని, రైతులకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఎక్కువ లాభదాయకమైనటువంటిదనిన్నీ, అధికాహారోత్పత్తికి కూడా ఎక్కువ తోడ్పడుతుందనిన్నీ ప్రభుత్వము చెప్పడంజరుగుతూంది గాని దానికి ఏమాత్రం దోహదం చేయడంలేదు. సహకార వ్యవసాయం రావాలంటే ముందు land reforms చేయాలన్నారు. కాని land reforms విషయం పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇంతవరకు ఏమీ తేల్చకుండా ఉన్నారు. తరువాత Field Labour Societies కు ఇదివరకు లంకభూములన్నీ ఇచ్చేవారు. వారు సహకారపద్ధతిలో సాగుచేసుకునేవారు. కాని ఇప్పుడు ఆ లంకభూములన్నీ ఆసొసైటీలకు ఇవ్వకుండా వాటిలో 3 వ భాగము తీసుకొని వేలము వేస్తామన్నారు. ఈ విధంగా సహకారపద్ధతిలో సమిష్టిగా వ్యవసాయము చేసుకొనేచోట్లకూడా ప్రభుత్వము, వాటికి సహాయము చేయకుండా, ఆ సొసైటీలకు ఇదివరకు ఇచ్చే లంకభూములుకూడా ఇవ్వకుండా వాటిలో మూడవభాగము వేలము వేస్తామంటున్నారు. అదేవిధంగా దేవాలయ భూములు Co-operative Societies కు ఇచ్చే విషయములోకూడా ఏవో ఆటంకాలు కలిగిస్తున్నారు. అయిదువేలకుపైగా ఆదాయము వచ్చే దేవస్థానంభూములు Co-operative Societies కు ఇవ్వాలని G. O. ఉన్నప్పటికి కూడా, Endowment Department వారు ఏవేవో తగాదాలు తెస్తున్నారు. దావాలు వేస్తున్నారు. చట్టము ప్రకారం చెల్లదంటున్నారు. ఈ విధముగా Co-operative Societies కు ఈ temple lands, endowments lands ఇచ్చే విషయంలోకూడా ప్రభుత్వము ఏమీ సహాయం చేయడం లేకపోగా, దానికి ఆటంకాలు కలుగజేస్తున్నది. సాధారణంగా ఎకరాకు 600 పౌండ్లు పండేచోట joint farming పద్ధతిలో అయితే రెండువేల పౌనులకుపైగా పండించవచ్చు. కాని ప్రభుత్వము ఈ సమష్టి వ్యవసాయానికి ఏమాత్రం దోహదం చేయకుండా ఉంది. ఈ విధంగా ప్రతి ఉద్యమంలోకూడా, ప్రతి సొసైటీలోకూడా రకరకాల defects ఉన్నాయి. వాటిని తగ్గించేమార్గంగాని, బీదలకు భూమి ఇచ్చి సహకార వ్యవసాయానికి తోడ్పడడంగాని జరగడంలేదు. అసలు సమిష్టివ్యవసాయం వద్దని, భూసంస్కరణలు వద్దని ప్రచారం జరుగుతోంది. అందువల్ల ప్రభుత్వం కొన్నిచోట్లనైనా joint farming society లు పెట్టి వ్యవసాయం చేయించాలి. Field Labour Societies చేస్తున్నభూములు, దేవస్థానం భూములు ఉన్నవి. అక్కడ joint farming పెట్టి వ్యవసాయం

చేయిస్తే ప్రజలకు బాగా బోధపడుతుంది. ఎక్కువ ప్రచారంజరిగి జ- సవరణ ఫార్మింగ్‌వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలు తెలుసుకొని, ఎక్కువమంది సమిష్టివ్యవసాయంలో పాల్గొనేందుకు పిలువుతుంది. ఎవరైనా ప్రజలు ఉత్సాహంతో ముందుకువచ్చి జాయింట్ ఫార్మింగ్ చేసుకొంటాము, సహకార సంఘాలు పెట్టుకొంటాము అంటే వారికి తగినసహాయము దొరకుటలేదు. ఎన్నో అభ్యంతరములు పెడుతున్నారు. ఈ సందర్భంలో బాగాయకుంట కో-ఆపరేటివ్ విషయం చూస్తే, మంత్రిగారు చెబుతూ వారు డబ్బుకట్ట లేదన్నారు. ఆ విధంగా డిపార్టుమెంట్‌నుంచి తప్పు ఇన్‌ఫర్‌మేషన్ వస్తుంది. ఆ డబ్బు యింకొక హెడ్ క్రిందకు మార్చామన్నారు. జాయింట్ ఫార్మింగ్ సొసయిటీస్ పెట్టుకొని వ్యవసాయం చేసుకొంటామంటే ఎన్నో అభ్యంతరాలు పర్పడుతున్నాయి. దానిని డెవలప్ చేసేందుకు సహాయం చేయుటలేదు. పంజాబ్‌లో యీ అవకాశం ఉపయోగించుకొని అనేకకుటుంబాలు కలిసి వ్యవసాయం చేసుకొంటున్నారు. మనప్రభుత్వంకూడ మోడల్‌గా కొన్ని ఫారమ్సు నడుపుటకు పూనుకోవాలి. ప్రభుత్వ భూములు ఉన్నవి. దేవాలయ భూములు ఉన్నవి. మొట్టమొదట ఆ భూములు కో-ఆపరేటివ్ ఫార్మింగ్ క్రిందకు తెచ్చి వ్యవసాయం చేయిస్తే ప్రజలలో ఎక్కువప్రచారం జరుగుతుంది. సమిష్టి వ్యవసాయం చేసుకొనేవారికి మార్గదర్శకంగా ఉంటుంది. లేబరుకంట్రాక్టు సొసైటీలు ఉన్నవి. పదివేలకులోపు P. W. D. కంట్రాక్ట్సు యిస్తున్నారు. వీటికికూడ కొన్ని అభ్యంతరములుఉన్నవి. లోకల్‌బోర్డ్సుకు వీలులేదు అంటున్నారు. ఇటువంటి defects తొలగించుటకు క్రొత్తచట్టము త్వరగాతీసుకురావాలి.రూల్సులో మార్పులు తేవాలి. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో I.A.S. officers ను వేయక పోతేకొంపమునిగిపోతుందిట. అవిసక్రమంగా పనిచేస్తున్నవో లేదోచూడాలిగాని ఆఫీసరు ఎవరయితేనేమి? కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో ఎంతమంది I.A.S. Officers ఉన్నారో ? ఈ విషయాలన్నీ పరిశీలించాలి. ఈ మంత్రిగారు మద్రాసు ప్రభుత్వమునందు ఉన్నప్పటినుంచి ఎక్కువ అనుభవము కలిగినవారు కాబట్టి బాగా ఆలోచించి ఈ ఆశయాల కొరకు వచ్చేసంవత్సరంలోగా ఆంధ్ర, తెలంగాణా చట్టములు సమన్వయపరచి ఒకచట్టము తప్పక తీసుకురావలెనని కోరుచున్నాను. కో-ఆపరేటివ్ సొసయిటీలకు అప్పులుదొరకడం చాల కష్టముగా ఉన్నది. ఆడిట్ సర్టిఫికేట్సు యివ్వనందున రిజర్వుబ్యాంకువాడు అప్పులు యివ్వడంలేదు. అందువల్ల తెలంగాణాలో చాలా ఇబ్బందిగా ఉన్నది. ఆంధ్రలో ధాన్యం హామీమీద అప్పులుఇచ్చే పద్ధతిలో చాల అవకతవకలు జరుగుచున్నవి. కో-ఆపరేటివ్ సొసైటీలను రిజిష్టరు చేయడంలోకూడ చాల అభ్యంతరాలు

పెట్టి ఈ ఉద్యమంలో ఉత్సాహం కోల్పోయేట్లు చేస్తున్నారు. ఇవన్నీ పరిశీలించుటకు అన్నిపక్షాలతో కూడిన ఒక కమిటీని వేయవలెనని కోరుతున్నాను. ఆ కమిటీ ఈ సొసయిటీలన్ని సక్రమంగా పనిచేస్తున్నవో, లేదో చూడాలి. మిగతా గౌ. సభ్యులు కూడ ఈ కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులోని defects గురించి చాలావిషయాలు చెప్పారు. ఇవన్నీ మంత్రిగారు విచారించి సక్రమమైన పద్ధతిలో సొసైటీలు నడిచేలాగున, రూల్సులో మార్పుచేసి, త్వరలో ఒకచట్టాన్ని తీసుకురావలెనని, ఒక ఎంక్వైరీకమిటీని వెంటనే వేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

*ధర్మాదాయ సహకార శాఖామంత్రి (శ్రీ కె. చంద్రమౌళి): అధ్యక్షా, సహకార శాఖకు సంబంధించిన ఈ పద్దుమీద 12 మంది గౌ. సభ్యులు మాట్లాడినారు. వారిలో చాలామంది ఈ సహకార ఉద్యమములో దీర్ఘ కాలంగా పనిచేసేవారు, ఇందులోని సాధక బాధకాలు అన్ని తెలిసినటువంటి వారు మాట్లాడటం చాలా సంతోషమైన విషయం. వారు చెప్పిన విషయాలమీద ఆమూలాగ్రంగా, లేక వాటికి సంబంధించిన సిద్ధాంతాలమీద సమాధానం చెప్పేముందు, రెండుమూడు విషయాలు ఉపోద్ఘాతంగా మీ ఎదుట మనవి చేస్తాను.

మానవ సంఘము ఏర్పడినప్పటినుంచి సహకారము అనేది ఉన్నది. సహకారము లేకపోతే అసలు మానవులుగా జీవించడానికే అవకాశము ఉండదు. నలుగురు కలసి ఒక విషయాన్ని గూర్చి ఆలోచించుట, ఒక కార్యాన్ని సాధించుట, ఇవి మానవులకు సహజమైన విషయాలు. అందువల్ల సహకారం అవసరమనే విషయంలో అభిప్రాయభేదములు ఉండవని అనుకొంటున్నాను. అయితే సహకారము శాస్త్రరీత్యా సక్రమంగా జరిగేట్లు చేయుటకు కొన్ని కట్టుబాట్లు అవసరం. శాసనబద్ధంగా కొన్ని నియమాలు పాటించవలసియున్నది. ఈ నియమాలు పాటించుటలో, శాసనాలు అమలు పరచుటలో, లేక ఆ సంబంధమైన విషయాలలో కొంత పరస్పర వైరుధ్యం రావడం సహజమైన విషయం. సహకారము అనేది ప్రభుత్వం యొక్క ఏ ఒక్క శాఖలోనో కాదు, అన్నిశాఖలలో అన్నిరంగాలలో పనిచేస్తుంది. ఇంత విస్తృతంగా సహకారం ఇన్ని శాఖలలో పనిచేయుటలో లోటుబాట్లు—బుద్ధిపూర్వకంగా జరిగేవి, స్వార్థపరత్వం, వ్యక్తిగత విషయాలు—లేకుండా ఉండవు. అవిలేవని నేను ఎప్పుడూ చెప్పను. మనదేశంలో ప్రథమంలో సహకారాన్ని శాసనబద్ధం చేసినప్పుడు మనము పరాయి ప్రభుత్వముక్రింద ఉంటిమి. అప్పటి పరాయి ప్రభుత్వమునకు అనుగుణ్యంగా, ప్రజా కల్యాణాన్ని దృష్టిలో పెట్టుకోకుండా చేసిన కొన్ని నిబంధనలు ఉన్నవి. తదుపరి కొన్నిశాసనాలు చేశారు. ఆ తరు

వాత కొంత కాలానికి వాటిలో ఇక్కడ ఒక సవరణ, అక్కడ ఒక సవరణ చేయడం జరిగింది. అసలు వ్యవహారానికి సంబంధంలేకుండా ఈ సవరణలు తారుమారుగా ఉండడంవల్ల పరస్పర వైరుధ్యంగా కనపడుచున్నవి. అంతేగాక తెలివిగలవారు, అనుభవజ్ఞులు, ఈ చట్టాలను, bye-lawsను తమబుద్ధి చాకచక్యం చేత interpret చేసేటప్పుడు తమవాదాన్ని, చర్యలను, సమర్థించుకొనుటకు వీలుగా నిర్వచనం చేయడం జరిగింది. కాని ఇప్పుడు పరిస్థితులన్నీ మారిపోయి నవి, మనకు స్వరాజ్యము వచ్చినది. ఇప్పుడు ప్రజలకు న్యాయంగాను, త్వరితంగాను, పనులు జరగాలి. మనది పెద్దదేశము. మనము తొందరగా బాగుపడాలి. ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధికావాలి అనే ఆవేశము, ఉత్సాహము ఉండటం సహజం. అందులో ముఖ్యంగా సహకారానికి ఇటువంటి ఆవేశము, ఉత్సాహము, చాల అవసరం. కాని దీనికికూడ కొన్నికట్టుబాట్లు నియమాలు ఉండాలి. తొందరపడిచేస్తే లాభాలకన్న నష్టాలు ఎక్కువవుతాయి, అందువల్ల జాప్యంచేయుట మంచిదని నేను చెప్పను. అయితే ఈ సహకార సిద్ధాంతాన్ని, సహకార విధానాన్ని వ్యతిరేకించేవారు ఉండరు. ఇప్పటి వాతావరణంలో పరిస్థితులకు అనుగుణ్యంగా, మనం గతంలో గడించిన అనుభవాన్ని పురస్కరించుకొని ముందుకు పోవాలంటే, కొంతమంది మిత్రులుచెప్పినట్లు అక్కడక్కడ కొన్ని సవరణలుచేస్తే సరిపోదు. నేను ఒక కొత్త శాసనం రావాలనే ఉద్దేశం కలవాడిని. సాధ్యమైనంత తొందరలో ఈ శాసనాన్ని చేయాలనే అభిలాష ఉన్నవాడిని.

ఇందాక శంకరయ్యగారు చెప్పినట్లు దీనికి తొందరగా చట్టం చేయడం మంచిదనే విషయం నేనుకూడ అంగీకరిస్తున్నాను. పార్టీ విభేదంతో మాపార్టీ వాళ్ళకే representation యివ్వాలనే ఉద్దేశ్యం పెట్టుకొని నేను మాట్లాడడం లేదు. తెలంగాణా కౌన్సిల్‌లో యితర పార్టీలకు ప్రాతినిధ్యం యివ్వలేదని ఎవరో చెప్పారు. నాకు వచ్చిన information ను బట్టి రావి నారాయణరెడ్డి గారు ప్రముఖమైన సభ్యులు. వారి స్థానంలో కమ్యూనిస్టు సభ్యుణ్ణే మళ్ళీ నామినేట్ చేసినట్లు ఉన్నది. సభ్యులు చెప్పిన విషయాలన్నిటినీ ప్రభుత్వం తరఫున సమర్థించి యివన్నీ చక్కగానే ఉన్నాయి, బాగానే ఉన్నాయి అనే పిడివాదం మాత్రం నేను చేయదలచుకోలేదు. చట్టం చేయవలసి ఉన్నది. ఆ చట్టంలోకూడ ఏవో అర్థంకాని clauses పెట్టుకోకుండా సాధ్యమైనంతవరకు సామాన్యమైనవి, ప్రజలకు అర్థమయ్యేటటువంటి clauses పెట్టుకుని మనం చట్టం pass చేసుకోవాలి. గౌరవసభ్యులు చెప్పిన లోపాలు చాల ఉన్నాయి సహకారసంఘంలోనికి అడుగుపెట్టినవారు శాశ్వతంగా దాంట్లో పట్టా పుచ్చుకుంటున్నారు అని complaint చేయడం సహజంగా జరుగుతున్నది. దానికి

కొన్ని నియమాలు పెట్టుకుంటేనే తప్ప అట్లా లేకుండా ఉండడానికి వీలులేదు. దానిలోకూడ కొన్ని చిక్కులు ఉన్నాయి Democracy అంటున్నారు. Democratic విధానంలో ఎన్నిక జరపాలని అంటున్నారు, Democracy కి కూడ కొన్ని నియమాలు ఉన్నాయి. నియమము పెట్టుకొన్నట్లయితే యిప్పుడున్న విధానాలలో కొంత మార్పు చేసుకోడానికికూడ అవకాశం ఉంటుంది. ఇంకొక విషయంకూడ మనవి చేస్తాను. అనేకచోట్ల సహకారసంఘాలను రిజిష్టర్ చేయడంలో జాప్యం జరుగుతున్నది. Register చేసిన వాటినికూడ సక్రమంగా కొనసాగించడంలేదు. ఎక్కడయిన rural areasలో చేస్తే వికేంద్రీకరణకు బదులు కేంద్రీకరణ అయి పైకి పోతున్నదిగాని క్రిందికి రావడంలేదు అనే వాదం ఉన్నది. నిజమే. ఎంతమంచి ఆదర్శాలు, ఎంతమంచి ఉద్దేశ్యాన్నయినా మాటలలో గట్టిగా చెప్పవచ్చు. చట్టాలలో చక్కగా చూపించవచ్చుగాని ఆచరణలో పెట్టడానికి వ్యక్తులకుకూడ కొన్ని నియమాలు ఉంటే తప్ప ఈ ఉద్యమం సక్రమంగా నడపడం సాధ్యంకాదు. సహకారరంగం చాల విస్తృతమైన రంగం. విశాలమైన దృక్పథంతో పనిచేసే పెద్దలు అనుభవం ఉన్నవారు పాల్గొని దీనిని జయప్రదం చేయాలి. ఇది ఒక చక్కని ప్రజాఉద్యమం. ఆర్థికంగాను, సాంఘికంగాను అనేకవిధాల ప్రజలకు సేవచేయడానికి వీలుఉండే ఉద్యమంగా భావించి పెద్దలు దీనిలో పాల్గొని అన్నివిధాల సహకరించాలి. అంతా ప్రభుత్వమేచేయాలి అనే భావం పెట్టుకోవడం మంచిదికాదు. తెలంగాణాలో, గౌరవ సభ్యులు చెప్పినట్లు కలెక్టర్లు, నామినేటెడ్ ప్రెసిడెంట్లు, ఉద్యోగులు ఈ సంఘాలలో ఉంటున్నారు. పాత ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువగా ఇదంతా ప్రజా ఉద్యమంగానే ఉన్నది. ఏమైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకోవలసి ఉన్నది. ఎవరైనా వ్యక్తులు సంవత్సరాల తరబడిఉంటూవుంటే వారినితొలగించడానికి ఆలోచన చేయాలి. ఇప్పుడు మనకు ఉన్నటువంటి పరిస్థితులలో మంచి సలహా సంపత్తితో, త్యాగంతో నడపగలిగిన పెద్దలు, యోగ్యులు ఈ సంస్థలలో పనిచేసేందుకు రావాలి. అటువంటివారు ముందుకువచ్చి పనిచేస్తారని నేను ఆశిస్తున్నాను. ప్రతి సభ్యుడు చెప్పిన ప్రతి చిన్న పాయింటుకు సమాధానం చెప్పాలంటే సాధ్యమయ్యే విషయంకాదు, అట్లా చెప్పడం అనవసర మనుకుంటాను. వారు చెప్పిన ప్రతి చిన్న point record లో ఉన్నది. గౌరవసభ్యులు చెప్పిన points అన్నీ వ్రాసుకొని వాటిలో ఏమైన లోపాలు ఉంటే జాప్యం జరుగుతూవుంటే వాటన్నిటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఈ పనులు ఇట్లా ఉన్నాయి, ఆ పనులు ఇట్లా ఉన్నాయి అని మనవిచేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు. గౌరవసభ్యులు చెప్పిన ప్రతి point కు సమాధానం చెప్పనంతమాత్రాన శ్రద్ధతో చెప్పలేదని అనుకోవద్దని మనవిచేస్తున్నాను. చట్టం విషయం ఇదివరకే మనవిచేశాను. ఇప్పు

మున్నటువంటి చట్టంలోకూడ అనేక లోపాలు ఉన్నాయి Apex Bank, Marketing Society అని ఈ విధంగా సంఘాలు, ఉపసంఘాలు పెరిగిపో తున్నాయి. వీటిల్లోకూడ కేంద్రీకరణ ఎక్కువగా ఉన్నది. ఉదాహరణకు ఒక విషయం మనవిచేస్తాను. **Land Mortgage Bank** ఉన్నది. **Central Land Mortgage Bank** క్రింద **Rural Banks** ఉంటాయి. ఏ చిన్న రైతు అయినా అప్పు కావాలని, భూమిమీద హక్కు ఉన్నది, పట్టా ఉన్నదని **encumbrance certificates** తెస్తే, ఆ ఊరిలో ఉన్న **Bank Directors** విచారించి, సంతృప్తి కరంగా ఉన్నదని అనుకొన్నప్పటికి ఇవ్వడానికి వీలులేదు. **State Land Mortgage Bank** దగ్గరకు పోయి వారి అనుమతి పొందితే తప్ప ఈ **loans** ఇవ్వడానికి వీలులేదు. ఈ చిక్కులన్నీ పోవడానికి కొంతవరకు వికేంద్రీకరణ జరగాలి. **Applicant** కు పట్టా ఉన్నదో, లేదో సామాన్యంగా ఆ ఊళ్ళో ఉన్నవా రందరికి తెలుస్తుంది. దానిమీద కొంత అప్పు అయినా వెంటనే అక్కడి సంఘంవారు **sanction** చేస్తే బాగా ఉంటుంది. తక్కినది తరువాత ఇస్తారు. ముందు కొంత డబ్బు అక్కడి సంఘంవారు ఇస్తే రైతులు ఎరువులు, విత్తనాలు మొదలైనవి కొనుక్కోడానికి అవకాశం ఉంటుంది. అందువలన కొంతవరకు వికేంద్రీకరణ చేయాలనే దృష్టికూడ బాగా ఉన్నది. చట్టం వచ్చే లోపల ఇటువంటి మార్పులు కొన్ని చేయాలని ఆలోచిస్తున్నాము.

ఈనాడు ప్రతి శాఖలోను మనకు డబ్బు చాల తక్కువగా నున్నది. ధనం కావాలి. మీరు యిప్పుడు యిస్తున్న రెండు కోట్ల రూపాయలు సహకార ఉద్యమానికి చాల తక్కువ అని భావించేవారిలో నేను ఒకడిని. అయితే మనది బీదదేశం గనుక ఉన్న డబ్బుతోనే యితర అన్నిశాఖలలో **adjust** చేసుకోవలసి ఉన్నది. నా ఉద్దేశములో ధనముకన్నా కూడా యీ సంఘములలో పనిచేసే వారు శ్రమ శక్తితో సహకరించవలసి యున్నది. నాకు శ్రీ శంకరయ్యగారితో చాలకాలంగా పరిచయం ఉన్నది. పేదవారికి ధనము లేదని సహకారోద్య మములో గాని, లేక యితర ఉద్యమములలో గాని పాల్గొనే అవకాశమును నిరాకరించడం మాత్రం చాల తప్పు అని నేను వారితో ఏకీభవిస్తున్నాను. వారు చేసే శ్రమను కూడ ధనరూపంగా భావించవలసియున్నది. అందువలన వారుచేసే శ్రమను ధనరూపంలో విలువకట్టి యిన్ని రెట్లు యివ్వవలయునని నిర్ణయించినప్పుడు పల్లెటూళ్ళలోని సామాన్య ప్రజలు కూడ కొంతకు కొంత ఆర్థిక సౌష్టవమును పొందడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా చెప్పాలంటే చాల విషయా లున్నాయి. కాని ఎక్కువగా మాట్లాడడానికి అవకాశం లేదు కాని రెండు, మూడు ముఖ్యవిషయములు ఉన్నవి. వాటిని మనవిజేసి సెలవు తీసుకుంటాను.

ఉద్యమములలో ముఖ్యంగా సహకారోద్యమం కేవలం పురుషుల ఉద్యమంగా మారిపోయింది మన దేశంలో. స్త్రీలు చాల తక్కువగా ఉన్నారు. సహకారోద్యమం కళలను, కుటీర పరిశ్రమలను పెంపొందించేదిగాను ఎక్కడివా రక్కడ తమ నిత్యజీవితావసర వస్తువులను వుత్పత్తిచేసుకునే శక్తి కలిగించేదిగాను తయారవాలి. అంతేగాని, ఎక్కడో కేంద్రమునుండి ధనం రావాలి, దానితో ఎక్కడయినా పెడదాం, వుత్పత్తి చేద్దాం అంటే - ఆ తరువాత వాగన్లు లేవని, రైళ్ళు సకాలములో నడవడం లేదని లేకపోతే పై నుండి ఆర్డర్సు రాలేదని - యీ విధంగా ఏర్పడే చిక్కులవల్ల సరుకువున్నా, అందవలసినవారికి సకాలంలో అందకపోవడం జరుగుతుంది. నాకు నిత్తనాలు కావాలంటే అవి నాట్లు అయిపోయిన తరువాత వచ్చి లాభంలేదు. ఈ వుద్యమంలో - చిన్నచిన్న కుటీర పరిశ్రమలు, నిత్య జీవితావసర వస్తువులు - luxurious articles అని నేను చెప్పను - తయారుచేసుకొనవచ్చును. అందుకుగాను ముఖ్యంగా స్త్రీలకు ప్రోత్సాహ మిచ్చి వారిని పాల్గొనేట్లు చేయుట మంచిదని భావించేవారిలో నేను కూడ ఒకడిని. నేను మద్రాసులో సహకార శాఖకు మంత్రిగా వుండగా జరిగిన ఒక చిన్న విషయమును వుదాహరణగా చెబుతాను. నేను శ్రీరంగమునకు వెళ్ళినప్పుడు ఒకసారి 7, 8 మంది స్త్రీలు వచ్చి "అయ్యా మా కేమీ లేదు; మాకు జీవనోపాధి లేదు మా భర్తలు చనిపోయారు; మమ్మల్ని పోషించేవారు లేరు. అందువలన మేము ఒక చిన్న సహకార సంఘమును పెట్టుకుని స్వతంత్రముగా జీవనోపాధి చేసుకొనగలుగుతాము, ఆ విశ్వాసము మాకు ఉంది; మాకు కొన్ని వస్తువులు చేసుకునే శక్తి, యుక్తి ఉంది నైపుణ్యం ఉంది" అన్నారు. వారివద్ద ధనం లేదు. షేర్ కాపిటల్ పెట్టాలి. శాసనోల్లంఘనం చేయడం నా ఉద్దేశం కాదు. అప్పుడున్న నియమముల ప్రకారం షేర్ కాపిటల్ లేనిచో సంఘము స్థాపించడానికి వీల్లేదు Experimentalగా చూద్దామని నేను వారికి 200 రూపాయలు ఉచితంగా యిచ్చాను. దేవాలయం తరఫున ఒక భవనం కూడ వారు అద్దె లేకుండా వుపయోగించవచ్చునని యివ్వడం జరిగింది. వారు చిన్నచిన్న ఆహారపదార్థములు, కుంకుమ, కాటుక మొదలయినవి చేస్తుండేవారు. మొదటి సంవత్సరంలోనే వారు 10 వేల రూపాయల వ్యాపారంచేసి, దగ్గరదగ్గర రెండువేల రూపాయల లాభం చూపించారు. అందువలన మంచివారు, వుత్సాహము, శక్తిగలవారు యీ వుద్యమములోకి వస్తే ఉద్యమం జయప్రదం అవడానికి అవకాశముంటుంది. అందువల్లనే ధనముకంటె శీలానికి ఎక్కువ ప్రాధాన్యం యిచ్చేవారిలో నేను ఒకడిని. ఉత్సాహము వున్నవారి వద్ద ధనము లేకపోయినా ప్రక్కన ఉన్నవారు, వారిని బాగా ఎరిగినవారు హామీయిచ్చి అవసరమైతే కొంత సహాయముచేసి ఉద్యమమునకు తోడ్పడవలసి

యున్నది. ఎందుకంటే - హామీకూడా మనకు రావాలిగదా! అప్పుడప్పుడు అందులో 'రిస్కు' కలిగినా హామీనిచ్చి వుత్సాహముతో ముందుకు రావడానికి తోడ్పడితేనే సహకారోద్యమం అన్నివిధాలా జయప్రదం కావడానికి నిర్దుష్టంగా పని చేయడానికి అవకాశమేర్పడుతుంది.

మరొక ముఖ్యవిషయంకూడా వుంది. ఈ సహకారోద్యమం కేవలం ఆర్థికస్థోమతుకే కాదు. సాంఘిక వికాసమునకుకూడా తోడ్పడుతుందని మనవి జేశాను ఈ సాంఘిక వికాసముతో, ఆర్థికస్థోమతుతో మనదేశంలో మనం తయారుచేసే వస్తువులను మనం ఆదరించి వాటిని వినియోగించే సత్సంకల్పం కలిగి వుండవలయునని నేను కోరుతున్నాను. దానికి ఉదాహరణగా ఒకవిషయమును చెబుతాను. నేను ఏ వ్యక్తిని విమర్శించవలయుననే వుద్దేశము గలవాడిని కాదు. సహకార చేనేతసంఘాలు వున్నాయి. భారతదేశంలో వ్యవసాయం తరువాత పేర్కొనదగినది, ప్రపంచమంతట ప్రఖ్యాతిగాంచినది చేనేతపరిశ్రమ. ప్రపంచమంతట ప్రఖ్యాతిగాంచిన గుడ్డను తయారుచేసినవారు భారతీయులు. అటువంటివారే యీనాడు చేనేత ఉద్యమమంటున్నారు, చేనేతబట్టలు ఎక్కువ వుత్పత్తికావాలి అంటున్నారు. కాని, నేసినవారు వాటిని కట్టరు; సంఘాలు నడిపేవారు కట్టరు; గ్రామంలో వుండి, వాటిని నిర్వహించేవారు కట్టరు, ఎవరో బయటివారు కట్టాలి నావస్తువును, అది అందంగా లేదనో, కొంచెంధర ఎక్కువ అనో, ముతక అనో-నేను ప్రేమించి నేను కట్టుకోనకపోతే యింకెవరు కడతారు! ఈ spirit లేకపోతే మీరు ఎన్ని నియమాలైనా పెట్టండి, ఎన్ని శాసనాలు అయినా చేయండి, ఎంత మందినయినా యీ వుద్యమంలోకి తీసుకురండి, ఎన్ని సంఘాలు అయినా పెట్టండి యిది సామాన్యప్రజలకు వుపయోగకరంగా వుండదని, అందువలన ప్రయోజనం లేదని మనవి జేస్తున్నాను.

ఈ సహకారసంఘాల్లో అనేక శాఖ లున్నవని చెప్పాను. వాటన్నింటిని గురించి చెప్పాను. ఒక్క రాష్ట్రప్రభుత్వాలేగాక కేంద్రప్రభుత్వముకూడ సహకార విధానమును మనం అవలంబించాలి. ప్రజాస్వామ్యం వృద్ధిచెందవలయునన్న ప్రజాకల్యాణం చేసుకోవలయునన్న, సహకార వుద్యమమే కావలయునని ఉత్సాహముతోనున్న సమయం యిది. ఇటువంటి సమయంలో - సహకార వ్యవసాయమునకు సంబంధించి కొంత వ్యతిరేకమైన వాతావరణం- అవి కొన్ని అపోహలు కావచ్చు లేదా కొన్ని భయాలు కావచ్చు-అక్కడక్కడ కలుగుతున్నది. దీనిని గురించి నేను ముఖ్యమైన రెండు, మూడు విషయములు నాకు తోచినవి మీకు మనవిజేస్తాను.

నాకు తెలిసినంతవరకు కాంగ్రెసు నాగపూర్‌లో చేసిన తీర్మానంలో కానివ్వండి, ఇతరత్రా సహకారవ్యవసాయ విధానంపై చేసిన తీర్మానములలో

గాని, రిపోర్ట్సులో గానివ్వండి, ఎక్కడ ఏమిచ్చున్నా-ముఖ్యముగా మీమీద ఇప్పుడు ఉన్న 'సహకార వ్యవసాయ విధానం' అనేదానిలో ఉన్న 4, 5 విషయాలకు సంబంధించి కొంతమందిలో ఉన్న ఒ యోపాత్పాతమును గురించి నేను మీకు మనవి చేయదలచుకున్నాను.

మొదటిది— సహకారం అనేది నిర్బంధంగా చేస్తారనీ, నెత్తిమీద బలవంతంగా రుద్దుతారు అనే భావం ఉంది. ఇందాక మన రాజగోపాల్ నాయుడు గారు కూడ మాట్లాడుతూ 'కొంత నిర్బంధంగా ఉంది, స్వేచ్ఛ కావాలి' అన్నారాయన అయితే నేను స్వేచ్ఛకు అనుకూలిడిని కాదు. అది నేను గట్టిగా చెబుతున్నాను. నేను స్వాతంత్ర్యానికి అనుకూలుణ్ణి. 'స్వాతంత్ర్యం' కొన్ని నియమాలతో కూడినది. 'స్వేచ్ఛ' అంటే లైసెన్సు. 'నా యిష్టంవచ్చినట్లు నేనుచేస్తాను. నీవు ఎవడివి అడగడానికి, నేను ఇవ్వాళ వాడిని కొట్టదలచుకున్నాను, కొడతాను, తిట్టదలచుకున్నాను, తిడతాను'- అనేది స్వేచ్ఛ.

స్వాతంత్ర్య మంటే...

**శ్రీ పి. రాజగోపాలనాయుడు :** స్వేచ్ఛ అనే పదానికి వారి అర్థం వారు చెబుతున్నారు. కాని స్వేచ్ఛ అంటే **licence** కాదు.

**శ్రీ కె. చంద్రమౌళి :** నాకు తెలుసును. నేనుకూడ ఇంగ్లీషు చదువుకున్నవాడనే. శ్రీ రాజగోపాలనాయుడుగారికంటె కూడ ఎక్కువే చదువుకున్నానని గట్టిగా చెబుతున్నాను. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనే పదాలకు **independence and licence** అని **dictionary** చూచుకుంటే వారికే తెలుస్తుంది. అంతవరకు నేను చెప్పగలను. స్వేచ్ఛ అనేదానికి నేను వ్యతిరేకినని చెబుతున్నాను. వారి అభిప్రాయాన్ని విమర్శించుటకు చెప్పటలేదు. సహకార వ్యవసాయ మంటే ఏమిటో ప్రభుత్వం తరఫున నేను ఈనాడు స్పష్టంగా చెప్పదలచుకున్నాను. స్వేచ్ఛకాదు ప్రభుత్వం వాంఛించేది; స్వాతంత్ర్యం. స్వాతంత్ర్యానికి కొన్ని నియమాలున్నాయి. నియమాలు, నిగ్రహంలేకుండ స్వాతంత్ర్యం ఎప్పుడు, ఏ దేశంలో కూడలేదు. మనమందరము స్వాతంత్ర్యప్రియులం. కాంగ్రెసు తీర్మానాలలోగాని, కేంద్రప్రభుత్వం చెప్పినదాంట్లో కాని, శ్రీజవహర్లాల్ నెహ్రూ గారి ఉపన్యాసాలలోగాని, ఇతరత్రా చేసిన తీర్మానాలలోగాని సహకారవ్యవసాయాన్ని నిర్బంధంగా అందరిమీద రుద్దుతామనే మాట ఎక్కడాలేదు. ఒక వేళ అటువంటి భయం వుంటే - నేను మా ప్రభుత్వం తరఫున సహకార వ్యవసాయాన్ని ఎవరిమీద **impose** చేయబోవడంలేదు అని హామీ ఇస్తున్నాను. ఇది ఒకటి. ఇక రెండవది : సహకార విధానం వస్తే రైతుల భూములు పీక్కుంటారని ... ఎవరు అనలేదనుకోండి .... ప్రజలలో అక్కడక్కడ ప్రచారం జరుగు

తోంది పట్టాలన్నీ తీసిపారేస్తారని, రైతులను కూలీలుగా చేస్తారని, నౌకర్లుగా చేసిపారేస్తారనీ ఒక ప్రచారం జరుగుతోంది. అది, వారి మనస్సులలోవుంటే ఉన్నదేమో కాని ప్రభుత్వం తరఫున అట్టిదేమీ లేదని నేను తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి గాని, కేంద్ర ప్రభుత్వానికి గాని కాంగ్రెసుకు గాని పట్టాలు పీకేయాలనే అభిప్రాయంలేదు. ఎవ్వరూకూడ పట్టాలు పీకేస్తామని చెప్పినట్లు నాకు ఎక్కడ కనబడలేదు. అందువల్ల, ఇది పట్టాలు తీసేసే ఉద్యమం కాదు. చిన్నచిన్న పట్టాదారులు కలిసి వ్యవసాయం చేసుకుందామనుకొంటే ప్రోత్సహించాలని ఉన్నది ఇది శాసన రూపంగా తెస్తామని నేను మొదటిలోనేచెప్పాను. ఇటువంటి వ్యవసాయం భారత దేశంలో చరిత్రకు అందని కాలంనుంచీ కూడ ఉన్నదని సభ్యులు మరచిపోకూడదు నేను వ్యవసాయశాస్త్రం చదువుకొన్నవాడను. నాకు వ్యవసాయంలో అనుభవం లేదు. నేను రైతుబిడ్డను. అయినా నాకు తెల్సినంతవరకు ఇప్పుడు యీ విషయాలు చెబుతున్నాను గ్రామాలలో కుప్పనూర్పిళ్ళ సమయంలోనూ, నాట్ల సమయంలోను, ధాన్యం ఇంటికితోలుకుపోవడం మున్నగు ఇతర అనేక సందర్భాలలో కూడ రైతులంతా పరస్పర సహకారంతో పనులు చేసుకుంటారు. ఒక ఎకరం ఉన్నవారు 4 ఎకరాలున్నవారితో కలిపి వారికి ఎడ్లు, బండి కొనుక్కోటానికి శక్తిలేక - నాలుగురోజులు పనిచేసి వారి బళ్ళతో ధాన్యం తోలుకోవడం, నాగళ్ళతో భూములు దున్నుకోవడం జరుగుతూనే ఉన్నది. ఇది సహకారం. దీనిని శాసనబద్ధం చేస్తున్నాము. అంతవరకు నేను చెబుతున్నాను. ఇటువంటి సహకారం అక్కరలేదని వ్యవసాయంచేయని నాబోటివారు, కేవలం రాజకీయాలలో తిరిగేవారు చెబితేచెప్పవచ్చు.కాని రైతులను ఇటువంటి సహకారం కావాలా అక్కరలేదా అంటే నూటికి 99 మంది 'కావాలి' అని చెబుతారని నేనుగట్టిగాచెబుతున్నాను. ఇంకొక విషయమున్నది. శ్రీ రాజగోపాలనాయుడుగారు మేము సర్వీసు సహకారసంఘాలకు వ్యతిరేకులము కాదు, **Joint farming** కు మాత్రమే వ్యతిరేకులము అని చెప్పారు. సర్వీసు సహకారసంఘం అంటే ఏమిటి? సర్వీసు సహకారం అంటే ఎరువులు పంచిపెట్టడం, నాగళ్లు పంచిపెట్టడం అనేది మామూలుదృష్టిలో చెప్పేటటువంటిది. కాని, నా దృష్టిలో సర్వీసు సహకారమంటే అదికాదు. పరస్పర సహకారం. ఒకరికొకరు సహకరించుకుంటూ, కలసిమెలసిపని చేసుకుంటూ, నష్టంవచ్చినా, లాభంవచ్చినా, కష్టమున్నా సుఖమున్నా పంచుకోవాలనే భావం, సేవాదృక్పథం ఉండడమే సర్వీసు సహకారమవుతుంది. సేవాదృక్పథముండాలనే దృక్పథంతోనే సర్వీసు కో-ఆపరేటివులు వచ్చాయి. శ్రీ రాజగోపాల నాయుడుగారు గాని, ఇతరులుగాని సర్వీసు కో-ఆపరేటివులు అంగీక

రించి నప్పుడు దాంట్లో joint farming అనేది automatic గా ఉండితీరాలి. వ్యవసాయంలో ఒకశాఖలో సహకారం ఉండాలి. మరొక...

**శ్రీ పి. రాజగోపాలనాయుడు :** అధ్యక్షా, తమరు అనుమతిస్తే ఒక్క విషయం చెప్పాలి Segmental Co-operation, comprehensive Co-operation అనేవి వున్నవి. Co-operative Credit Society, Multi-purpose Co-operative Society అని ఉన్నాయి. అందులో నుంచి joint farming ఎట్లా వస్తుందో నాకు అర్థంకావడంలేదు.

**శ్రీ కె. చంద్రమౌళి :** అదే నేను explain చేయబోతున్నాను. వారికి ఓపికవుంటే నేను ఇవన్నీ చెప్పగలను సహకారం వ్యవసాయంలో ఒక రంగానికి అన్వయించాలి, రెండవరంగానికి అన్వయించకూడదు అని వారి ఉద్దేశ్యం. నా దృష్టిలో సహకారం అనేది ఒప్పుకుంటే సహకారం సేవా పూరితమైనదని ఒప్పుకుంటే, సహకారం వల్ల లాభమున్నదని అనుకొంటే అన్ని రంగాలలోను సహకారం ఉండవచ్చు. ఒక రంగంలోనే సహకారం ఉండాలి, రెండవ రంగంలో ఉండకూడదు అంటే అది సంకుచితమైన భావ మవుతుందనుకొంటాను అది విశాల భావంకాదు. సహజంగా యీనాడు గ్రామాలలో జరుగుతున్నదే యీ సహకార విధానం. నేను మొదటిలోనే చెప్పినాను రైతులు కుప్పనూర్పిళ్ల సమయంలోను, నాట్ల సమయంలోనూ పరస్పరం సహకరించుకుంటారు. అందువల్ల సహకారం ఒక రంగంలో పని చేస్తుంది, రెండవ రంగంలో పనిచేయదు అనడంలోని అర్థం నాకు కనబడుట లేదు. అందులో ఏమి పరమార్థమున్నదో నా కర్థంకావడంలేదు.

సహకార వ్యవసాయం గురించి ఈనాడు ప్రజలలో కొంత భయం ఉన్నది అంటే నేను కొంతవరకు ఒప్పుకొంటాను. కొత్తగా ఏ ఉద్యమం వచ్చినా అది ఒకవిధమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇది అనుష్ఠాన యోగ్యమా ; లేకపోతే కొంతమంది కొరకే వచ్చిందా ; దీనివల్ల ఏమి వస్తాయో, పాత పద్ధతులు వదలి కొత్త పద్ధతులకు పోతే లాభసాటిగా వుంటుందో, నష్టమే వస్తుందో అనే అనుమానాలు కొంతవరకు భయం కలగడంలో అర్థంఉన్నది. అందువలన దీనిని వెనువెంటనే ఎక్కడపడితే అక్కడ పెట్టాలనే భావం కాంగ్రెసు చెప్పలేదు. ప్రజలలో ప్రచారం, ప్రబోధంచేసి experimental గా అక్కడక్కడ చేసిచూపిస్తే ఆ ప్రక్కల నున్న రైతులు చూచి, అందులో లాభం వుంటే, వారికి ఇష్టమైతే సహకార పద్ధతి నవలంబించవచ్చు. లేకపోతే మానేయవచ్చు. ఈ సంఘాలలో చేరినవారు కూడ కొన్నాళ్లయిన తరువాత "నాకు ఖీ సహకారం అక్కరలేదు"అంటే

వెళ్లిపోవడానికి కూడ అవకాశాలిచ్చి కార్యాలను చేసుకోనిమ్ము. కొన్నాళ్లు సంఘంలో వుండి, అనుభవం వల్ల దానికి లాభం లేదనుకుంటే వారి భూమితో సంఘంలోంచి బైటకు వెళ్లిపోవచ్చు. శ్రీ రాజగోపాల నాయుడుగారు హైదరాబాదులోని వాటిని గురించి చదివారు. అంతా నిర్బంధమనీ, అదనీ, ఇదనీ చెప్పారు. ఇవి పాత సిద్ధాంతాలు. వాటి నిబంధనలను తెచ్చి కొత్త వాతావరణంలో పెట్టి వ్యవహారం చేయవద్దని నేను కోరుతున్నాను.

ఇంకొక విషయం ఉన్నది. సహకార పద్ధతిలో స్వపరిపాలన మనేసరికి నలుగురు కలిస్తే స్వతంత్రం పోతుంది, ఇందులో పైన వున్నవారు పెత్తనం చేస్తారు, ఇది అధికారుల పెత్తనంకొరకు పుట్టింది కాని ఇంకొకటి కాదనే ప్రచారంకూడ ఉన్నది. ఏ సంఘమైనా సరిగా పనిచేయాలంటే ఉద్యోగులలో అధికార దృష్టి ఉండకూడదనే సిద్ధాంతం మనమందరం ఒప్పుకొన్నదే. అధ్యక్షా, నేను మొదటిలోనే చెప్పినట్లుగా మనం బ్రిటిష్ ప్రభుత్వంక్రింద చాలకాలం ఉన్నాము. పాత చట్టాలనుబట్టి, పాత ఉద్యోగులనుబట్టి వచ్చిన భావాలన్నీ ఒక్కసారి పోవాలంటే పోవు. ఇవి క్రమేణా రూపుమాపాలి. పాత సరుకునంతా ఒక్కసారి తీసేద్దామంటే మనకు కొత్తసరుకు లేదు. **Training** అయినవారి, విద్యా యోగ్యతలున్నవారి అవసరం ఉన్నది కొత్త రక్తం కావాలంటున్నాము.

